


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 14 | ఆగస్టు | 2025 | పేజీలు : 16




## బోనమెత్తిన పల్లె...

### జిల్లా వ్యాప్తంగా పోచమ్మ ఆలయాల్లో బోనాల జాతర

ములుగు సూర్యప్రతినిధి ఆగస్టు 13 మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా బుధవారం అన్ని గ్రామాల్లో భక్తులు బోనాల జాతర నిర్వహించారు. గ్రామాలలోని పోచమ్మ తల్లి ఆలయానికి బోనాలతో తరలివచ్చి తలులకు మొక్కులు సమర్పించారు. బెల్లం , చీరే సారే సమర్పించి బెల్లం పానకంతో నైవేద్యం సమర్పించారు. డప్పు చప్పులతో వాడలవారీగా తరలిరావడంతో గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకుంది.






# రెయిన్ అలర్ట్

ఉమ్మడి జిల్లాలో భారీ, అతి భారీ వర్ష సూచన

అధికారులు అందుబాటులో ఉండాలి

అప్రమతమైన ఉమ్మడి జిల్లా యంత్రాంగం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 13, మేజర్ న్యూస్: వాతావరణ శాఖ ఉమ్మడి జిల్లాకు అలర్ట్ ప్రకటించింది. ఉమ్మడి జిల్లా లో అతి భారీ, భారీ వర్ష సూచన ఉందని వెల్లడించింది. దీంతో ఉమ్మడి జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది.అతి భారీ జనగామ, మహబూబాబాద్, హనుమ కొండ, వరంగల్ జిల్లాలు కాగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో భారీ

మిగతా 2లో..

ఈనెల 17 నుండి కాజీపేట దర్గా

## ఉర్సు ఉత్సవాలు

ఉర్సు ఉత్సవాల నిర్వహణపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సమావేశం



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 13 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలకు వరంగల్ మహనగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల

మిగతా 2లో..

సూర్య పత్రిక కథనానికి స్పందించిన

## ఆర్అండ్బి అధికారులు

ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి గుంతలు పూడుస్తున్న అధికారులు

అధికారుల స్పందనకు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు



2 లో



## కాంట్రాక్టర్ల కోసమే పనులు అంటున్న ప్రజలు

వేసిన 45 రోజులకే రోడ్లు ధ్వంసం

ప్రజాధనం దుర్వినియోగం

11 కోట్లు బూడిదలో పోసిన పన్నీరు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు... చర్యలకు డిమాండ్

7 లో

## లిక్కర్ లారీ బోల్తా

రూ.25 లక్షల బీర్లు నేలపాలు



2 లో



## ఈనెల 17 నుండి కాజీపేట దర్గా

# ఉర్సు ఉత్సవాలు




మొదటి పేజీ తరువాయి..

ఏర్పాట్లు, నిర్వహణ, బందోబస్తు, తీసుకోవాల్సిన ఇతర జాగ్రత్తలపై మేయర్, గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి.గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ గౌస్ హైదర్, కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దర్గా పీఠాధిపతి, మేయర్, గ్రేటర్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ రోడ్ల మరమ్మతులు, విద్యుత్ దీపాల అలంకరణ, జనరేటర్, తదితర ఏర్పాట్లను చేస్తామని అన్నారు. ఉత్సవాల నేపథ్యంలో తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని, పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహిస్తామన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దర్గా ఉత్సవాల నేపథ్యంలో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు, నిర్వహణ కు కృషి చేస్తామన్నారు. కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లిక్కర్ లారీ బోల్తా

## రూ.25 లక్షల బీర్లు నేలపాలు

భీమదేవరపల్లి, ఆగస్టు 13(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని సమ్మక్క గుట్ట వద్ద బీర్ల లోడు తో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల మేరకు.. సిద్దిపేట లిక్కర్ గోదాం నుంచి హనుమకొండ లిక్కర్ డిపోకు వెళ్తున్న లారీ బుధవారం తెల్లవారుజామున కల్వర్టుకు ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ బాలుదాసు, క్లీనర్ నరేష్ క్షేమంగా బయటపడ్డారు. బీర్లను లారీలో తరలిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లారీలో ఉన్న బీర్ల విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్, ఎస్సై తిరుపతి తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. లిక్కర్ డ్యామేజ్ కి సంబంధించి వివరాలు నమోదు చేస్తున్నారు.

# రెయిన్ అలర్ట్

మొదటి పేజీ తరువాయి..

,వర్షాలు కురుస్తాయని తెలిపింది. దీంతో ఉమ్మడి జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కింద స్థాయి నుంచి కలెక్టర్ వరకు జిల్లా అధికారులంతా తమ పని స్థానాల్లో అందుబాటులో ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా విధులకు గైర్హజరు కావద్దని, సెలవులను కూడా రద్దు చేశారు.మరో వైపు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మరో వైపు ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను తెల్లియ చేసేందుకు 24 గంటల వరకు పని చేసేలా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశారు. టోల్ ఫ్రీ నంబర్ల ను అందుబాటులో ఉంచారు. ఎన్డిఆర్ ఎఫ్, పోలీస్, రెవెన్యూ ఆర్ అండ్ బి , పంచాయతీ రాజ్, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఉమ్మడి జిల్లా లో వర్షాలు కురిసిన, కురుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు, అధికారులు చెరువులను, లోతట్టు ప్రాంతాలు తదితర ప్రదేశాలను సందర్శించి పరిశీలించారు. ప్రమాదకరంగా ప్రవహించే చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్ల కుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలి, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని, రైతులు, రైతు కూలీలు పొలా ల వద్ద కు వెళ్లకుండా చూడాలని, రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టేందుకు రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం సిబ్బంది సమన్వయం తో కలిసి పని చేసి భారీ వర్షాల వలన ఆస్తి , ప్రాణ నష్టం పశు సంపద నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ లో 30 కు పైగా





ముంపు నకు గురైన ప్రాంతాల నిర్వాసితుల కోసం ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా తరలించి ఆయా కేంద్రాల్లో వారికి మంచి నీరు , ఆహారం , దుప్పట్లు అందచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అతి , భారీ వర్షాలు కురుస్తాయన్న వాతారణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది.

**వరద ముంపు కారణాలను అన్వేషించిన కలెక్టర్, మేయర్, ఎమ్మెల్యే...**

భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి , వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి భద్రకాళి బండ్ వెనుక వైపు నీటి ప్రవాహ తీరును బల్లియా పరిధిలో 14వ డివిజన్ బాలాజి నగర్ 100 ఫీట్ల రోడ్, పోతన రోడ్ లను పరిశీలించారు. వర్షానికి వర్షపు నీరు ఇళ్ల ల్లోకి చేరి నాలాలు పూర్తిగా జలమయమైన సందర్భంగా కచ్చా నాలా తీస్తున్న ప్రాంతాలను పరిశీలించి నీరు నిలువ ఉన్న ప్రాంతాలను జేసిబి లతో తక్షణమే కచ్చా నాలాలు తీసి వరద నీరు వెళ్లేలా చూడాలని, ప్రజలకు ఎ లాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలోని సుమారు 30 కు పైగా ముంపునకు గురైన ప్రాంతాలు నిర్వాసితుల కోసం ముందస్తు గా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా తరలించి ఆయా కేంద్రాల్లో వారికి మంచి నీరు , ఆహారం , దుప్పట్లు అందచేస్తున్నట్లు తెలిపారు. శాశ్వతంగా వర్షం ముంపునకు గురి కాకుండా 158 కోట్ల తో నిర్మాణాలు చేపడతామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.

# సూర్య పత్రిక కథనానికి స్పందించిన ఆర్అండ్బి అధికారులు

### ఖమ్మం వరంగల్ జాతీయ

### రహదారి గుంతలు పూడుస్తున్న అధికారులు

### అధికారుల స్పందనకు

### హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

తొర్రూర్ ఆగస్టు 13 మేజర్ న్యూస్ (సూర్య) : ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి ప్రయాణికులకు ప్రమాదకారి అని ఈనెల 9వ తేదీన సూర్య తెలుగు దినపత్రికలో తొర్రూర్ డివిజన్ ప్రతినిధి ప్రత్యేక కథనం ప్రచారించడం జరిగింది. అనంతరం జిల్లా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు, చేపట్టడం జరిగింది. జాతీయ రహదారి పై ఏర్పడిన గుంతలను, బొల్లికుంట వాగ్దేవి కాలేజీ నుండి మరిపెడ మండల కేంద్రం వరకు జాతీయ రహదారిపై ఉన్న గుంతలను గత రెండు రోజుల నుండి పూడ్చడం జరుగుతుంది. ఈ అంశంపై అధికారులు త్వరితగతిన స్పందించినందుకు రహదారిపై అనునిత్యం ప్రయాణిస్తున్న ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





అదేవిధంగా ప్రయాణికుల యొక్క బాగోగులను దృష్టిలో పెట్టుకొని రహదారిపై ఏర్పడిన ప్రమాదమైన గుంతలపై ప్రత్యేక కథనం ప్రచురించిన పత్రిక యాజమాన్యానికి, ప్రతినిధికి ప్రయాణికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల యొక్క సంక్షేమం దృష్టిలో పెట్టుకొని మరెన్నో నూతన వార్తలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, పరిష్కరించే విధంగా సూర్య పత్రిక పనిచేస్తుందని వారు అభినందించారు. సూర్య పత్రిక ప్రజల మన్ననలు పొందుతూ నూతన వరవడితో వార్తలు రాస్తూ దినదిన అభివృద్ధి చెంది ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.



# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు 7995074803**

**జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ( ఇన్చార్జి )కలెక్టర్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు, బుధవారం మహబూబాబాద్- మరిపెడ రోడ్డులోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి, బైపాస్ రోడ్డును పరిశీలించి గత తేడాది పరివర్షాల వలన వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహబూబాబాద్, మరిపెడ పట్టణలలోని లోతట్టు ప్రాంతాలు, పెద్ద చెరువు, బంధం చెరువు, నిజాం చెరువు, తదితర ప్రదేశాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు, పాత భవనాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రమాదకరంగా ప్రవహించే, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని,రైతులు ,రైతు కూలీలు పొలాల వద్దకి వెళ్లకుండా చూడాలని,రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి విభాగం సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి భారీ వర్షాల వలన ఆస్తి ప్రాణ నష్టం పశుసంపద నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని చక చక్యంగా వ్యవహరించాలన్నారు.జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందనిఏలాంటి సమస్య వస్తే నెంబర్ 7995074803 కు ఫోన్ చేయాలన్నారు. నిత్యం అందులో సిబ్బంది అందుబాటులో ఉంటారని భారీ వర్షాలు వరదల కారణంగా ఎలాంటి సమస్యలు వచ్చినా ఆ కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు.అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే (బాలికల) వసతి గృహాన్ని సందర్శించారు, వర్షాకాలంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రుచికరమైన వేడివేడి ఆహారాన్ని వడ్డించాలని, స్టోర్ గదిని కిచెన్ డైనింగ్ హాల్ స్టడీ రూమ్స్ లను సానిటేషన్ చేయాలని, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్లు కృష్ణవేణి, రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు విజయానంద్, రాజేశ్వర్, ఎంపిడిఓ వేణుగోపాల్, పంచాయతీ , మున్సిపల్ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.





## ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి తిరుపతిరెడ్డి హామీ

**గత కొద్ది రోజుల క్రితం కాలనీవాసుల**

**కోరిక మేరకు ఎల్లమ్మ గుడికి విరాళం**

**ప్రస్తుతం చర్లపాలెంలో ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణం**

**అనుమండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహకారం**



తొర్రూరు, ఆగస్టు 13 మేజర్ న్యూస్ (సూర్య): చర్లపాలెం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి అనుమండ్ల మాధవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. గత కొన్నేళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని కొత్తగా నిర్మించేందుకు అవసరమైన మొత్తాన్ని ట్రస్ట్ భరిస్తుందని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమండ్ల తిరుపతిరెడ్డి తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన ఆయన, ముత్యాలమ్మ గుడి నిర్మాణం త్వరలో ప్రారంబించి గ్రామస్తుల ఆశయాన్ని నెరవేర్చడమే మా లక్ష్యం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు, గ్రామ ప్రజల ఐక్యమత్యంతో ఈ పనులు వేగంగా పూర్తి చేసి వచ్చే ఏడాది బోనాల పండుగకు ముందే గుడి నిర్మాణం పూర్తి చేసి, కొత్త గుడికి భక్తులు దర్శనానికి సిద్ధం కావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు.ఈ సమాచారం తెలిసిన వెంటనే పెద్దలు, మహిళలు, యువతీ,యువకులు తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

**ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ**




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 13, మేజర్ న్యూస్ సూర్య: సైలెన్సర్లు మార్పు చేసి వాహనం నడిపితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ హెచ్చరించారు. వరంగల్ ట్రై సిటీ లోని వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నఅధిక శబ్దం వచ్చే సైలెన్సర్లతో రాకెట్ నమూనాతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ట్రాఫిక్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన పైలాన్ బుధవారం ట్రాఫిక్ ఏసీపీ ఆవిష్కరించారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను నేరమని యువతకు గుర్తు చేసేందుకుగాను స్వాధీనం చేసుకున్న సైలెన్సర్లతో రాకెట్ పైలాన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరంగల్ వరకు ట్రై సిటీ పరిధిలో 2024 సంవత్సరం లో మొత్తం 1246 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఇందులో హన్మకొండ లో 557, వరంగల్ 335, కాజీపేట లో 354 సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకోగా, 2025 ప్రారంభం నుండి ఇప్పటి వరకు ట్రాఫిక్ పోలీసులు 592 సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో హన్మకొండ 242, వరంగల్ 85, కాజిపేట లో 265 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏసీపీ పేర్కొన్నారు. పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డిసిసిబి వైస్ చైర్మన్ ను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ ఆగస్టు 13 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రమాదంలో గాయపడిన డిసిసిబి వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డినిహన్మకొండలోని తన నివాసంలో బుధవారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, కొడకండ్ల మండల అధ్యక్షులు, తొర్రురు మండల, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలి

**స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సులో**

**ఎస్ ఐ కొంక అశోక్**




దామెర సూర్య(మేజర్ న్యూస్): దామెర మండల పరిధిలోని శ్రీహర్ష స్కూల్ విద్యార్థిని విద్యార్థులకి రోడ్డుప్రమాదాలు, డయల్100,బాల కార్మికులు,బాల్య వివాహాలు, సీసీ కెమెరాలఉపయోగాలు, గుట్క,గంజాయి, డ్రగ్స్,మత్తు పదార్థాల వినియోగం వల్లజరిగే అనార్థాల గురించి వివరించడమే కాకుండా, యువకులు జీవితాలను ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారో వివరించారు. ఈ మధ్యకాలంలో స్కూల్ విద్యార్థులు టార్గెట్ గా గంజాయి ముఠాలు పనిచేస్తున్నాయని వాటిని గుర్తించి తెలియపరచాలన్నారు. మూఢ నమ్మకాల విషయాలపై విద్యార్థిని విద్యార్థులకి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచి చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరు పాటు పడాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమౌలో దామెర ఎస్ ఐ కొంక అశోక్, మరియు శ్రీహర్ష స్కూల్ ప్రిన్సిపల్, స్కూల్ స్టాఫ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అలర్ట్ గా ఉండాలి

**సాగు కి సరిపడా యూరియానే అమ్మాలి**

**వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**కొడకండ్ల మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్**



కొడకండ్ల, ఆగస్టు 13 మేజర్ న్యూస్ సూర్య:అధికారులు అలర్ట్ గా ఉండాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు, బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కొడకండ్ల మండలంలో విస్తృతంగా పర్యటించారు.ముందుగా రామారం చెరువును పరిశీలించి భారీ వర్షాలు కురిసి చెరువు నిండిపోయినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు గురించి పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను, పిఎసిఎస్ సందర్శించి ఇప్పటివరకు జరిగిన అమ్మకాల వివరాలను, స్టాక్ వివరాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు .రిజిస్టర్ లో నమోదు చేసిన వివరాల ఆధారంగా ఏ రైతుకు ఎంత భూమి ఉంది ఎన్ని యూరియా బస్తాలు ఇచ్చారు అని కలెక్టర్ పరిశీలించారు.రైతుకు ఉన్న ఎకరాలను బట్టి యూరియాను అమ్మాలని, అవసరాని కంటే ఎక్కువ యూరియాను అమ్మి కొరతను సృష్టించవద్దని తెలిపారు. జిల్లాలో సాగుకు సరిపడా యూరియా ఉన్నదని దానిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏ రైతుకు ఎంత అవసరమో, వారి సాగు భూమికి తగ్గట్టుగా మాత్రమే యూరియా అమ్మాలన్నారు . మందులు సరిపడా నిలువలు ఉన్నాయి లేదా అని కూడా చూశారు.అనంతరం వైద్యాధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అలర్ట్ గా ఉండాలని 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు.వర్షాల నేపథ్యంలో మరింత అలర్ట్ గా ఉండాలని, సమయానికి వైద్య సేవలు అందాలన్నారు . ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇసుక , మొరం, కంకర తదితర మెటీరియల్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కంకర, మొరం అలాగే మేస్త్రి ల విషయం లో అధిక ధరల సమస్య లు ఏర్పడితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.అనంతరంలింగాల ఘనపూర్ మండలం లోని కుందారం బ్రిడ్జి మీద నుండి భారీ వాహనాలు వెళ్లేందుకు వీలుగా జరుగుతున్న పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు కార్యక్రమం లో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మల్లంపల్లి, ములుగు జాతీయ రహదారి

# మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ దివాకర టిఎస్**

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 13 (మేజర్ న్యూస్): ఇటీవలి భారీ వర్షాల ప్రభావంతో జాతీయ రహదారి-163 పై మల్లంపల్లి జాకారం మధ్య ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ పై పాత వంతెన దెబ్బతింది. బుధవారం వంతల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పరిశీలించారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే అధికారులు తాత్కాలిక వంతెన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ జాతీయ రహదారి అధికారులను బుధవారం ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాత్కాలిక వంతెన పూర్తయ్యే వరకు డైవర్షన్ మార్గాలు తాత్కాలిక వంతెన పనులు పూర్తయ్యే వరకు మల్లంపల్లి, ములుగు మార్గంలో వాహన రాకపోకలు క్రింది విధంగా మళ్లించబడతాయి. ప్రయాణికులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి సూచించిన మార్గాలను అనుసరించాలని సూచించారు.





వరంగల్, ములుగు (భారీ వాహనాలు) గూడెప్పాడు, పరకాల, రేగొండ, జంగాలపల్లి, తిరుగు దారి జంగాలపల్లి, రేగొండ, పరకాల, గూడెప్పాడు, వరంగల్, ములుగు, ఏటూరునాగారం (ఆర్టీసీ బస్సులు, కార్లు, టూ వీలర్లు) వెళ్లే దారి: మల్లంపల్లి, శ్రీనగర్, పందికుంట, ములుగు వెళ్లాలని సూచించారు. తిరిగి వెళ్లే ప్రయాణికులు జాకారం, అబ్బాపూర్, గోరుకొత్తపల్లి, వరంగల్, నర్సంపేట, ములుగు (ఆర్టీసీ బస్సులు, కార్లు) వెళ్లే వాహనాలు మల్లంపల్లి, శ్రీనగర్, పందికుంట, తిరుగు ప్రయాణం పందికుంట, శ్రీనగర్ మల్లంపల్లి, నర్సంపేట, ములుగు (భారీ వాహనాలు) వెళ్లే దారి: వరంగల్, గూడెప్పాడు, పరకాల, రేగొండ, జంగాలపల్లి మీదిగా చేరుకోవాలని, తిరుగు ప్రయాణం జంగాలపల్లి, రేగొండ, పరకాల, గూడెప్పాడు, వరంగల్ వెళ్లాలని సూచించారు. ప్రయాణికుల సౌకర్యం కొరకు ఆర్టీసీ బస్సులు మల్లంపల్లి, శ్రీనగర్, పందికుంట గ్రామాల ద్వారా మళ్లించబడతాయి. ఈ మార్గంలో భారీ వాహనాలకు అనుమతి లేదు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్. డిఈ కిరణ్ కుమార్ తదితరులు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆసుపత్రిలోకి వర్షపు నీరు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**అధికారుల తీరుపై ఆగ్రహం**

**కలెక్టర్ తో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రి పరిశీలన**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 13 మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్య ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆసుపత్రిలోకి వర్షపు నీరు చేరిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని పలు వార్డుల్లో కి వరదనీరు చేరి రోగులు ఇబ్బంది పడిన ఘటనపై బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు.వైద్యరోగ్య శాఖ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే వర్షపు నీరు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి పై అంతస్తు నిర్మాణం జరుగుతున్న క్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్మాణం చేపట్టడం వల్ల వరద నీరు ఆసుపత్రి లోని వార్డుల్లో చేరడం జరిగిందని వెంటనే ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు.అంతే కాకుండా గత ప్రభుత్వం హయాంలో ఆసుపత్రి నిర్మాణం జరిగిందని అప్పుడు ఆసుపత్రి నిర్మాణం



తక్కువ ఎత్తులో నిర్మించడం, సరైన జాగ్రత్తలు తీసుకోకుండా సి.సీ నిర్మాణం చేపట్టారని అందువల్ల వరద నీరు ఆసుపత్రి ఆవరణలో చేరుతుందని తెలిపారు. త్వరలోనే ఆసుపత్రి ఆవరణలో గార్డెనింగ్ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దుతామని రోగులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేంద్ర ప్రసాద్, ఆర్.ఎం.ఓ దివ్య, టి జిఎంఐడిసి ఏ.ఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

నల్లబెల్లి, ఆగస్టు 13, మేజర్ న్యూస్ సూర్య: పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ నల్లబెల్లి పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు,





ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాద పూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు. తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి సిఐ సాయి రమణ, నల్లబెల్లి, ఖానాపూర్ ఎస్.ఐలు గోవర్ధన్, రఘుపతి లు పాల్గొన్నారు.





# బందెల దామోదర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



నడి కూడా, ఆగస్టు 13 మేజర్ న్యూస్ సూర్య: ₹హనుమకొండ జిల్లా నడికూడ మండలం ముస్తాలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బందెల దామోదర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బందెల దామోదర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దామోదర్ మన మధ్యన లేకపోవడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. కార్యక్రమం లో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్,మండల సమన్వయ కమిటీ సభ్యులు పాడి కల్పనా -ప్రతాప్ రెడ్డి,పెద్ద బోయిన రవీందర్ యాదవ్,చాడ తిరుపతి రెడ్డి,పర్నెం మల్లారెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# ప్రభుత్వ భూములను కాపాడాలి




**పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయాలి**

**ప్రభుత్వ భూములను కబ్జా చేసే రియాల్టర్లపై చర్యలు తీసుకోవాలి**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

గీసుగొండ ఆగష్టు 13 మేజర్ న్యూస్ (సూర్య): కాకతీయుల కాలం కోట పురావస్తు ప్రభుత్వ భూములను రక్షించి పేదల స్వాధీనంలో ఉన్న స్థలాలను రెగ్యులరైజ్ చేసి వివిధ రకాల ప్రభుత్వ భూములను కబ్జా చేసి క్రయవిక్రయాలకు పాల్పడుతున్న రియాల్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి పేదలకు రక్షణ కల్పించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.బుధవారం ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమార స్వామి బృందం గీసుకొండ మండలం మొగిలిచర్ల శివారు పోగుల ఆగయ్య నగర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను అందులో నివసిస్తున్న పేదల నివాసాలను అక్రమంగా కూల్చివేసిన ఇండ్లను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పేదలు నిలువ నీడ కోసం వివిధ రకాల ప్రభుత్వ భూములను గుర్తించి గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకుంటే వారికి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం యంత్రాంగం అట్టి ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఆక్రమించుకోవాలని చూస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరించడం అన్యాయం ఆందోళనకరమన్నారు.అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తుంటే ఇంటి పట్టాలు కరెంటు రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాల్సింది పోయి దుర్మార్గంగా ఇండ్లనే కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. పురావస్తు శాఖకు సంబంధించిన అలనాటి కాకతీయుల కోట భూములను సరైన విధంగా హద్దులు ఏర్పాటు చేసి రక్షించకపోవడం వల్ల కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇదేచ్ఛగా ఆక్రమించి క్రయవిక్రయాలకు పాల్పడుతున్నారని మరోవైపు దశాబ్దానికి పైగా పేదల స్వాధీనంలో ఉండి ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్న దౌర్జన్యంగా అట్టి ఇండ్లను కూల్చివేసి కబ్జా చేయాలనుకోవడం దారుణం అన్నారు. అలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కేసులు పెట్టిన ఇంతవరకు నమోదు చేయకపోవడం అరెస్ట్ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా తక్షణమే పేదల ఇండ్లను కూల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని పేదలకు వారి ఇండ్లకు రక్షణ కల్పించి ప్రభుత్వ భూముల రక్షణకు తగిన విధమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేకపోతే పేదలను సమీకరించి భూ పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గణిపాక రేణుక,సదానందం,ఆకుల పెళ్లి చంద్ర మౌళి ,గణిపాక అరుణ్,మిట్టపల్లి మరియా, కుమారస్వామి, రాజేశ్వరి, శ్రీకాంత్,రవి,స్వప్న,వనమ్మ,వినోద తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఉన్న ప్రతి మహిళ స్వయం సహాయ సంఘంలో చేరాలి



వెంకటాపురంనూగూరు ఆగస్టు 13 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ములుగు గారి ఆదేశానుసారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండలంలో ఉన్న ప్రతి మహిళ స్వయం సహాయ సంఘంలో చేరాలని రాష్ట్రం ప్రభుత్వం ఈనెల 15 వ తారీకు నుండి 30 తేదీ వరకు పక్షోత్సవాలు మండలంలో నిర్వహిస్తుందని డి ఆర్ డి ఏ ఎస్ ఇ ఆర్ పి ఏపి ఎం కాల్వ అప్పారావు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రతి మహిళను స్వయం సహాయక సంఘంలో చేర్పిస్తామని, అలానే వృద్ధుల సంఘాలు, దివ్యాంగ సంఘాలు, కిషోర బాలికల సంఘాలు కొత్తగా ఏర్పాటు చేస్తామని చెప్పినారు. మహిళా సంఘాల్లో చేరడం వలన తక్కువ వడ్డీకి రుణాలు వస్తాయని, రుణానికి వడ్డీ లేని రుణం( వి ఎల్ ఆర్ ) రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వర్తింప చేస్తుందని తెలియజేసినారు. సంఘంలో ఉన్న సభ్యురాలికి మరణం సంభవించినట్లయితే 2 లక్షల వరకు రుణ భీమా,10 లక్షల వరకు ప్రమాద బీమా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలియజేసినారు. ఈ సదవకాశాన్ని మండలంలో ఉన్న సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పాయల నాగమణి , సీసీ లు నరసయ్య, సమ్మయ్య, కుడికాలు వెంకటలక్ష్మి, కోటిపల్లి వెంకటలక్ష్మి, ఎంఎంఎస్ సిబ్బంది స్వప్న వివో ఏ లు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు

## ఏ.ఎం.ఓ పై డీఈఓ వాఖ్యాలు సరికాదు

**జీ.టి.ఏ జిల్లా అధ్యక్షులు - టి.ప్రకాష్ గౌడ్**

వరంగల్ ఆగస్ట్ 13 మేజర్ న్యూస్ (సూర్య)ఏఎంఓ సుజన్ తేజ పట్ల వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ అనుచిత వ్యాఖ్యలను ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జీటిఏ వరంగల్ జిల్లా శాఖ పక్షాన ఖండిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి,గౌరవ అధ్యక్షులు పి.బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు నరేంద్ర స్వామిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక బాధ్యతాయుత పదవులలో ఉన్నవారు హుందాగా మాట్లాడడం మంచిదన్నారు.

# అందరికీ చదువు మనందరి బాధ్యత



వెంకటాపురంనూగూరు ఆగస్టు 13 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం భారత ప్రభుత్వం సహకారం తో తెలంగాణ రాష్ట ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికి(18 సం నిండిన వయోజనులు) చదవడం రాయడం వచ్చి ఉండాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్మాత్మకంగా ఉల్లాస్అనే కార్యక్రమం ను ముందుకు తీసుకు వచ్చింది దీనిలో భాగంగా ఆవాస ప్రాంతాలలో చదవడం రాయడం రాని వారిని గుర్తించడం జరిగింది,వీరికి చదువు నేర్పించడానికి వాలంటరీ టీచర్స్ ను గుర్తించడం జరిగింది,వీరికి గ్రామ స్థాయి లో శిక్షణ ఇవ్వడానికి గ్రామస్థాయి ఆక్టివ్ టీచర్ కు ఆక్టివ్ కి నేడు మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది, ఇందులో భాగం గానే 10 వ తరగతి మరియు ఇంటర్ పూర్తి చేయలేక పోయిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా అవకాశం ఉంది మినిమం ఫీజు తో పదవ తరగతి ఇంటర్ పూర్తి చేసుకోవచ్చును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపురం లో ఓపెన్ స్కూల్ సెంటర్ ఉంది అని తెలియ జేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ ఎల్ రాజు, బి అశోక్ , పి సూర్య నారాయణ సి ఆర్ పి సిసి ఎస్ సి ఆర్ పి , ఏపిఎం అప్పారావు మండల విద్యాధికారి జి వి వి సత్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది



# కాంట్రాక్టర్ల కోసమే పనులు అంటున్న ప్రజలు



**వేసిన 45 రోజులకే రోడ్లు ధ్వంసం**

**ప్రజాధనం దుర్వినియోగం**

**11 కోట్లు బూడిదలో పోసిన పన్నీరు**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.. చర్యలకు డిమాండ్**

కాటారం, ఆగస్టు13, మేజర్ సూర్య న్యూస్: ఒకనాడు ఏదైనా అభివృద్ధి పని చేస్తే పది కాలాలపాటు ప్రజలు చెప్పుకునే వాళ్ళు.. అంత నాణ్యతతో పనులు జరిగేవి. కానీ అందుకు పూర్తి భిన్నంగా కాంట్రాక్టర్ల కోసం పనులు ప్రతిపాదిస్తున్న ఇప్పటి తీరుపాలనపై ప్రభావం చూపే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ధన్వాడ నుండి బూడిది పల్లె, వయ గోపాల్ వరకు వేసిన బీటు రోడ్డు ఇందుకు చక్కటి ఉదాహరణగా కనిపిస్తుంది. 45 రోజులు తిరగకముందే రోడ్డు శీతల వ్యవస్థ కు చేరడంతో ఇది కాంట్రాక్టర్ల కోసమే పనులు అని ప్రజలు అంటున్నారు. నాలుగు రూపాయలు జేబులో వేసుకునే పనులు అంటే ఇలాగే ఉంటాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.... ఆ రోడ్లు ఎక్కడో కాదండోయ్ మన మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ధన్వాడ నుండి బూడిది పల్లె, వయా గోపాల్పూర్ మీదుగా వేసిన బీట్ రోడ్డు నాణ్యత లేకుండా వేయడం వల్ల పాడైపోయే పరిస్థితి దాపురించింది. బీటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి త్వరత్వరగా పూర్తి చేశారు. 45 రోజుల్లోనే రోడ్లకు పగుళ్లు వచ్చి పెచ్చులు లేచిపోతుంది. పది కాలాలపాటు మన్నికగా ఉండవలసిన రోడ్లు అధికారుల కనుసన్నాలలో కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం వల్ల కోట్లాది రూపాయలు బూడిదలో పోసిన పన్నీరుల మారింది. ఒక్కసారి వీల్స్ ట్రాక్టర్ పోతనే ఇంతలా ఉందంటే రాబోయే రోజులలో వేసిన రోడ్డు కనపడదని, కోట్ల రూపాయలతో పోసిన రోడ్లు ఇంత తొందరగా పాడైపోతుంటే అధికారులు ఎందుకు పర్యవేక్షణ చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్లు పాడైపోతున్న అధికారులు చూస్తూ ఉన్నారా... మనకెందుకులే అని పట్టించుకోవడం లేదా... ప్రజాదనమే అని అనుకుంటున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిని బట్టి పరిశీలిస్తే కంచే చేను మేస్తే కాపలదారుడు ఏం చేయగలడని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోడ్డు ధ్వంసం కాకుండా కాపాడవలసిన అధికార యంత్రాంగం, పాలకులు ఏం చర్యలు చేపడుతారు అని ప్రజలు వేచి చూస్తున్నారు...

**అంతా మామూలే...?**

రోడ్ల పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకపోయినా సంబంధిత పి ఆర్ అధికారులు మామూలుగానే తీసుకున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రోడ్ల పనులు జరిగే సమయంలో పంచాయతీరాజ్ అధికారులు చుట్టపు చూపుల వచ్చి వెళ్లారని అపవాది ఉంది. కనీసం వర్క్ ఇన్స్పెక్టర్ కూడా పని జరిగే సమయంలో చూసిన దాఖలు లేవని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కు కారణంగా లక్షలు వేచించి లక్షణంగా చేపట్టవలసిన బీట్ రోడ్డు 45 రోజులకే నడవలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు మండిపడుతున్నారు. అధికారుల తీరు కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యాంగ ప్రజాధనం వృధా అయ్యిందని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.



# నగరం లో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు

**నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ పరిశీలన**

**రూ.158 కోట్ల తో ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం**

వరంగల్ టౌన్, ఆగస్టు 13 ,మేజర్ న్యూస్ సూర్య: నగరం లో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం వరంగల్ నగర పరిధి చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ వాటర్ పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వరంగల్ నగరం లోని డి కే నగర్, ఏం ఎన్ నగర్, లెనిన్ నగర్, అగర్తల, గిరిప్రసాద్ నగర్ ,శివ నగర్ ప్రాంతాలు ముంపునకు గురికావడం జరిగిందని అట్టి ప్రాంత వాసుల కోసం ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని సురక్షితం గా ఉంచడం జరిగిందని అన్నారు. కేంద్రాల్లో వారికి మంచి నీరు, ఆహారం అందజేస్తున్నామని ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని తెలిపారు. ఇందుకు శాశ్వత పరిష్కారం గా భద్రకాళి బండ్ ప్రాంతం లో రూ.158 కోట్ల వ్యయం తో పనులు పూర్తయితే ఈ పరిస్థితి తలెత్తే అవకాశం ఉండబోదని అట్టి పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. నీరు బయటకు వెళ్లుటకు గేట్ లను ఏర్పాటు చేసినట్లయితే ఇబ్బందులు తొలగిపోతాయని, బల్దియా నియోజక వర్గ పరిధి లో గల వర్ధన్నపేట, వరంగల్ (పశ్చిమ) పరకాల లను జోన్ లుగా విభజించి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యు జీ డి తో పాటు స్ట్రాం వాటర్ లకు సంబంధించి డి పి ఆర్ సిద్ధం చేయాలని సూచించడం జరిగిందని అన్నారు. జోన్ ల వారిగా గాని ఏది ముఖ్యమైతే దాన్ని పరిగణ లోకి తీసుకోవడం జరుగుతుందని ఇందుకోసం శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు అందరం కలిసి ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లడం జరుగుతుందని



మేయర్ తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షం వల్ల నగర పరిధి లో 30 కి పైగా కాలనీలు సుమారు వెయ్యి కుటుంబాలు ముంపు తీవ్రతను ఎదుర్కొన్నాయని వారికి పునరావాసం కల్పించడానికి నగరం లో 6 ప్రాంతాల్లో షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. గత రాత్రి నుండి భారీ వర్షాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు లేవని పునరావాస కేంద్రాలలో ఆహారం మంచి నీటితో పాటు బ్లాంకెట్లను కూడా అందజేస్తున్నామని,ఈ నెల 16 వరకు భారీ వర్ష సూచనలు ఉన్నాయని ఇందుకోసం బల్దియా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉన్నారని టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జవాన్ లతో పాటు ప్రత్యేకం గా మాన్ సూన్ బృందాలు ఫీల్ లో పనిచేస్తున్నాయని తెలిపారు. అవసరమున్న చోట్ల జెసిబి లతో కచ్చా కాలువల ద్వారా నీటిని తరలిస్తున్నామని ఏదైనా ఫిర్యాదు వచ్చినప్పుడు అధికారులు వెంటనే స్పందిస్తున్నారని తెలిపారు. సోమవారం అర్ధ రాత్రి రెండు గంటలు కురిసిన భారీ వర్షానికి 27 సెం.మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందని సమస్యను అధిగమించడానికి స్ట్రాం వాటర్ డ్రైన్ ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా ప్రతినిధుల సహకారం తో స్ట్రాం వాటర్ డ్రైన్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, రైల్వే ట్రాక్ నుండి నీరు వెళ్ళిపోవడానికి 12 వెంట్స్ సరిపోవడం లేదని కమిషనర్ తెలిపారు. కార్యక్రమం లో ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు, డి ఈ లు రవి కిరణ్, మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.





# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



దామెర, ఆగస్టు 13, మేజర్ న్యూస్ సూర్య: మెనూ ప్రకారం గురుకుల హాస్టల్స్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల, మైనార్టీ సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలు, కళాశాలలను జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయాల్లో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులను భద్రపరిచిన స్టోర్ రూమ్ లను సందర్శించి కూరగాయలు, ఇతర వంట పదార్థాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించి మెనూ ప్రకారం అందిస్తున్నారా అని ఉపాధ్యాయులు, వంట నిర్వాహకులను అదనవు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల హాస్టల్స్ లో పరిశుభ్రతను పాటించాలని, ముఖ్యంగా విద్యార్థులకు శుద్ధమైన తాగునీరును అందించాలన్నారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర వస్తువులనే వంటలలో వినియోగించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ మూడు గురుకుల హాస్టల్స్ లో నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నిర్మూలనకు, వాటి నియంత్రణ చర్యలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో సాగు కు సరిపడా యూరియా నిలవలు ఉన్నాయి

### సాగు చేసే రైతులకే యూరియా విక్రయించాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా లో సరిపడా యూరియా నిలవలు ఉన్నాయని,అవి సద్వినియోగం అయ్యేలా పర్యవేక్షణ జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం సా యంత్రం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతీ ఒక్క వ్యవసాయ అధికారులతో అలాగే పి ఏ సి ఎస్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా యూరియా అమ్మకాల మీద కలెక్టర్ దిశా నిర్దేశం చేసారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లా లో అన్ని ఏజెన్సీ లలో కలిపి 1788 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని వాటిని మన జిల్లా లో సాగు చేసుకునే రైతులకే అమ్మకం జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.ప్రతీ ఫర్టిలైజర్ షాప్, పిఎసిఎస్ షాప్ ముందు యూరియా నిల్వాలను తెలిపే బోర్డు తప్పకుండ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క యూరియా బస్తా అమ్మకానికి సంబందించిన రైతు పూర్తి సమాచారం నమోదు అయ్యేలా చూడాలన్నారు.పాస్ బుక్ ను తప్పకుండ పరిశీలించాలని అందులో ఉన్న సాగు భూమి కి తగ్గట్టు గానే యూరియా ను ఆ రైతు కు ఇవ్వాలని తెలిపారు. ఒక బస్తా కూడా ఎక్కువ ఇవ్వకుండా వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయి లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని పేర్కొన్నారు.సాగు కు సరిపడా యూరియా నిల్వలు ఉన్నప్పుడు, ఎక్కడైనా కొరత సమస్య ఎదురైతే సంబంధిత అధికారుల మీద చర్యలు తప్పవన్నారు. యూరియా ఫర్టిలైజర్ షాప్ లోనే కాక పిఎసిఎస్ లో అలాగే ఆగ్రో షాప్, ఓ డి సి ఎం ఎస్, హాక షాప్ లలో యూరియా అందుబాటులో ఉంటుందని రైతులు అక్కడ కూడా కొనుగోలు చేసుకోవచ్చన్నారు.

# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శారద

### ఊర చెరువు కట్టను శాశ్వత ప్రాతిపదికంగా బలోపేతం చేయడంతో పాటు పర్యాటకులను ఆకర్షించే విధంగా సుందరికరంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి, ఆగస్టు 13, మేజర్ న్యూస్ సూర్య: రానున్న 72 గంటలు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా బుధవారం పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామ ఊర చెరువు కట్టను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తో కలిసి పరిశీలించి, చెరువు జలమట్టం కట్ట బలస్థితి, తటస్థ గ్రామాలకు ప్రమాదాల అవకాశాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. 350 ఎకరాల ఆయకట్టు ఉన్నదని, 2.5 కిలోమీటర్ల కట్ట పొడవు, సామర్థ్యం కలదని 35 ఎం సి ఎఫ్ టి నీటి సామర్థ్యం కలిగి ఉన్నదని అధికారులు కలెక్టర్ ఎమ్మెల్యేలకు వివరించగా, చెరువు కట్ట ర్యాంపు వద్ద కట్టలేవల్ తక్కువగా ఉన్నందున ఎక్కువ వర్షం కురిస్తే కట్ట ఓవర్ ట్యాపింగ్ అయ్యే అవకాశం ఉందని





ముందస్తుగా తాత్కాలికంగా చెరువు కట్టను బలోపేతం చేస్తున్న తీరును వారు పరిశీలించి, వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో 816 చెరువులు ఉండగా అందులో 262 చెరువులు సర్ ప్లస్ లో ఉన్నాయన్నారు. ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ బృందాలు రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ శాఖల సమన్వయంతో పర్యవేక్షిస్తున్నాయన్నారు. అత్యవసర సమయంలో ఎన్ డి ఆర్ ఎఫ్ సహాయక బృందాలు వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. చెరువులు, కాలువలకు సమీపంగా ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో వెంటనే స్థానిక అధికారులను సంప్రదించాలన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వడ్లకొండ ఊర చెరువు ద్వారా అధికంగా ఆయకట్టుకు నీరు అందించడం జరుగుతుందని, గత 2023 సంవత్సరంలో కూడా కట్ట కూంగిపోవడం వల్ల తాత్కాలిక మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు. అనంతరం మండలంలోని బండవుతాపూర్ గ్రామంలో గల ఊర చెరువు ను కలెక్టర్ ఎమ్మెల్యేలు పరిశీలించారు.కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఇరిగేషన్ ఎస్ ఇ రాంప్రసాద్, ఈ ఈ శంకర్ నాయక్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డీఈ రాజు, తహసిల్దార్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వరద ముంపు కారణాలను అన్వేషించిన కలెక్టర్, ఎమ్మెల్యే ,మేయర్, కమిషనర్

### భద్రకాళి బండ్ వెనక వైపు నీటి ప్రవాహ తీరు పరిశీలన

### మర్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో వరద బాధితులను పరామర్శించిన మేయర్, కలెక్టర్, ఎమ్మెల్యే, కమిషనర్

వరంగల్, ఆగస్టు 13, మేజర్ న్యూస్ సూర్య: భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి కలెక్టర్ డాక్టర్ సత్య శారద శారద అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలసి భద్రకాళి బండ్ వెనక వైపు నీటి ప్రవాహ తీరు, పరిశీలన తో పాటు బల్దియా పరిధి 14 వ డివిజన్ బాలాజీ నగర్ 100 ఫీట్ల రోడ్, పోతన రోడ్ లో గలమర్వాడి భవన్ లో ఏర్పాటు చేసినపునరావాస కేంద్రం, చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ వాటర్ పనులను పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు పోతన రోడ్ లో గల మర్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో వరద బాధితులను పరామర్శించి భోజన వసతులు అందుతున్నాయా అని అడిగి తెలుసుకుని బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్ 100 ఫీట్ల రోడ్ ప్రాంతం లో కురిసిన అకాల వర్షానికి వర్షపు నీళ్లు ఇళ్లల్లోకి చేరి అలాగే నాలాలు పూర్తిగా జలమయమై సందర్భంగా మేయర్, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, బల్దియా





కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి కచ్చా నాలా తీస్తున్న ప్రాంతాలను పరిశీలించి, నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో జేసిబిలతో తక్షణమే కచ్చా నాలాలు తీసి వరద నీరు వెళ్లేలా చూడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ నగరంలో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వరంగల్ నగరం లోని సుమారు 30 కు పైగా ముంపునకు గురైన ప్రాంతాలు నిర్వాసితుల కోసం ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని సురక్షితం గా తరలించి ఆయా కేంద్రాల్లో వారికి మంచి నీరు, ఆహారం, దుప్పట్లు అందజేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని ఇందుకు శాశ్వత పరిష్కారం గా భద్రకాళి బండ్ ప్రాంతం లో ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం కొరకు నిర్మాణ పనులతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రానున్న 72 గంటలు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అధైర్య పడవద్దని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతికూల పరిస్థితుల నేపద్యం లో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని, ఆహారం తో పాటు మెడిసిన్స్ సౌకర్యాలు కల్పించడం జరిగిందని స్థానికులకు సూచించారు. భద్రకాళి వెనుక భాగంలో 2018 లో నిర్మించిన



రిటైనింగ్ వాల్ ను, కన్వెన్షన్ వద్ద గల భద్రకాళి కట్టను కూడా ఈ సందర్భంగా వారు పరిశీలించారు. దీనిని బలోపేతం చేయుటకు చర్యలు తీసుకొంటామని అన్నారు. 14 వ డివిజన్లో ఎస్సార్ నగర్, సాయి గణేష్ కాలనీ లలోని వరద నీరు సాఫీగా వెళ్లకపోవడానికి గల కారణాలు తెలుసుకొని రోడ్డు కిరువైపులా ఉన్న అనధికారిక ఆక్రమణలను తొలగించాలని బల్దియా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన – సారయ్య,బల్దియా ఎస్ఈ మహేందర్, ఈఈ సంతోష్ బాబు, తహసీల్దార్ ఇక్బాల్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## బానోత్ వెన్నెల సైకిల్ యాత్ర అభినందనీయం

### రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 13 (మేజర్ న్యూస్) : మహిళా సాధికారితే ద్యేయంగా కామారెడ్డికి చెందిన బానోత్ వెన్నెల చేపట్టిన సైకిల్ యాత్ర అభినందనీయమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. బానోత్ వెన్నెల కామారెడ్డి నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారిత కోసం చెపట్టిన సైకిల్ యాత్ర బుధవారం ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్బంగా బాదం ప్రవీణ్ వెన్నెల సైకిల్ యాత్ర కి స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం డిగ్రీ చదువుతున్న వెన్నెల సైకిల్ యాత్ర చేపట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు.ముఖ్యం గా మహిళలకు వెన్నెల స్ఫూర్తి దాయకమని ఆయన కొనియాడారు. వెన్నెల ఖర్చుల నిమిత్తం బాదం ప్రవీణ్ 1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మైపాల్ రెడ్డి, ఆకుతోట అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

### ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగడి శ్రీనివాస్



ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 13 (మేజర్ న్యూస్) : యువత మత్తుప్రదార్థాలకు బానిస కావద్దని జిల్లా రవాణా శాఖ అధికారి బరగడి శ్రీనివాస్ సూచించారు. ములుగు జిల్లారవాణా శాఖ జిల్లా అధికారి బారగాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమం బుధవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని, యువతకు సూచించారు. గంజాయి అలాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని జిల్లా రవాణా శాఖ అధికారి కోరారు. ఈ సమావేశానికి హాజరైన వారందరితో నేను మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతో పాటు ఏఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా, చేసే వ్యక్తులు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగా స్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, యువత, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం



### గత ఏడు సంవత్సరాలుగా పాలకవర్గం లేక ఇబ్బందులు

### రైతులకు సేవలు అందించడమే పాలకవర్గ ముఖ్య లక్ష్యం

### మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి

ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 13 (మేజర్ న్యూస్) : రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ కళ్యాణి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి కార్యదర్శి సోనియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెటును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకవర్గం ముందుకు సాగుతుందని అన్నారు. గత ఏడు సంవత్సరాల నుండి మార్కెట్ కమిటి పాలకవర్గం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుంది అని, మార్కెట్ కమిటి సమస్యలపై దృష్టి సారించి మార్కెట్ అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గతంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. లైసెన్స్ లేని పత్తి కొనుగోలు దారుల అక్రమాలను నివారించి, రైతుల దగ్గర నుండి ప్రభుత్వమే పత్తిని కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం అని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ సెద సారంగం, గోవిందరావుపేట మండల సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, రసపుత్ సీతారాంనాయక్, కొమరం బాలయ్య, లక్కీ వెంకన్న, ముక్తి రామస్వామి, చెర్ప పగడయ్య, పాలకుర్తి సమ్మయ్య, అర్రెం వెంకన్న, ఆలోత్ దేవ్ సింగ్, పెద్ది రాజ్ కుమార్, పోరిక ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## మొగిలిచర్ల లో ఘనంగా బోనాల పండుగ

గీసుగొండ ఆగస్ట్ 13 మేజర్ న్యూస్ (సూర్య)15వ డివిజన్ మొగిలిచర్లలో గ్రామ దేవత పోచమ్మకు ప్రజలు బోనమెత్తారు. గురువా రం గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని మహిళలు ఆలయానికి తరలివెళ్లారు. అనంత రం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు.యువకుల కేరింతలు మధ్య బోనాలు,ఊరేగింపు నిర్వహించారు.గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు .మేకపోతులను,కోళ్లను బలి ఇచ్చారు.వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.



## ఉపాధి కూలి సొమ్ములు వెంటనే చెల్లించాలి

### ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఐ (ఎం )ఆధ్వర్యంలో ధర్నా



ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 13 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉపాధి కూలి సొమ్ములు వెంటనే చెల్లించాలని సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. సందర్భంగా సిపిఐ (ఎం )మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ 18 పంచాయితీలో చెందిన 4000 కుటుంబాలు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేశారన్నారు. వారు పనులు చేసి నాలుగు వారాల నుండి పదివారాలైన ఇంతవరకు కూలి సొమ్ములు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. పంచాయతీకి రూ 15 లక్షల నుండి రూ 20 లక్షల సొమ్ములురూ. రెండున్నర కోట్లపైనే కూలీలకు సొమ్ములు చెల్లించాల్సి ఉందన్నారు. ఎర్రటి ఎండలో కనీస వసతి సౌకర్యాలు లేకుండా కూలీ పనులు చేస్తే పదివారాలైన కూలి సొమ్ములు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో కూలి సొమ్ములు రాక కూలీల కుటుంబాలు పోషణ సైతం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కూలిసములు చెల్లించకపోతే పోరాటాలు ఉదృతం చేస్తామన్నారు. పది రోజుల్లో ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సిన కూలి సొమ్ములు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని సూపర్డెంట్ హామీ ఇవ్వడంతో ధర్నా విలంబించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్ల నరసింహ చారి కంతి వెంకయ్య ఉపాధి కూలీలు పండా శీను, నిర్మల రజిత సుస్మిత కౌసల్య ఇర్ప సమ్మక్క కుర్సం పూర్ణ ఇరుప వీరమ్మ కురుసం మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## వరంగల్ డిపిఓ కల్పన

నెక్కొండ ఆగస్టు 13: వరంగల్ జిల్లా పంచాయతీ అధికారి కల్పన బుధవారం నెక్కొండ మండలములోని వివిధ గ్రామాలను సందర్శించారు. రానున్న 24 గంటలలో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ సూచనలు ఉన్నందున మండలంలోని వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. శిధిలావస్తలో ఉన్న గృహాలలో నివసిస్తున్న వారిని, వారి బంధువుల ఇళ్లకు లేదా గ్రామ పంచాయతీ ఆఫీస్, స్కూళ్లలో వసతి ఏర్పాటు





చేసుకొని ఉండాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. డ్రైనేజీలో ఎప్పటికప్పుడు చెత్తను తీసివేయాలని నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిలిచిన ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని తెలిపినారు. మండలంలోని వెంకటాపురం, తోపనపల్లి మరియు బొల్లికొండ గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు మరియు మల్టీపర్పస్ వర్కర్లకు సానిటేషన్ విషయంలో ఎవరు కూడా అలసత్వం ప్రదర్శించరాదని తగు ఆదేశాలు జారీ చేశారు. డిపిఓ మండల పర్యటనలో మండల పంచాయతీ అధికారి జి.దయాకర్, కార్యదర్శులు శిరీష మరియు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.





# వాగులో పశువుల కాపరి శవం గుర్తింపు

పర్వతగిరి (ఆగస్టు 13) సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలంలోని ఆకేరువాగులో పశువుల కాపరి గల్లంతయి శవంగా తేలిన సంఘటన పై పర్వతగిరి సర్కిల్ సిఐ రాజగోపాల్ విలేకరులతో మాట్లాడారు. పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కందికట్ల ఉప్పలయ్య గేదెలను మేపేందుకు సోమవారం ఉదయం వెళ్లారు. సాయంత్రం గేదలు తిరిగి ఇంటికి రాగా ఉప్పలయ్య రాలేదు .దీంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆకేరు వాగు పరిసర ప్రాంతాల్లో వెతకగా ఉప్పలయ్య దుస్తులు





చెప్పులు గొడుగు కనిపించాయి .రాత్రి వరకు వెతికిన ఆచూకీ లభించలేదు. కుమారుడు దయాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించినట్లు సిఐ తెలిపారు . ప్రమాదవశాత్తు వాగులో పడిపోయినట్లు నిర్ధారణ చేసి ఎస్డిఆర్ఎఫ్ బృందాలను పిలిపించి గాలింపు చేయగా మృత దేహాన్ని గుర్తించి వరంగల్ ఎంజేఎమ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ గాలింపు నందు తాసిల్దార్ వెంకటస్వామి సిఐ రాజగోపాల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

కాటారం, ఆగస్టు 13, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్లో బుధవారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## మత్తడి పడిన ఊర చెరువు

### అప్రమత్తమైన అధికారులు



గీసుగొండ ఆగస్ట్ 13 మేజర్ న్యూస్ (సూర్య)గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు,చెరువులు,కుంటలు మత్తడి పడుతున్నాయి. బుధవారం మండలంలోని ఊకల్ హవేలీ ఊర చెరువు మత్తడి పడటంతో అధికారులు అప్ర మత్తమయ్యారు. తహసిల్దార్ ఎండి.రియాజుద్దీన్,సిఐ మహేందర్,పంచాయతి కార్యదర్శి పి.శ్రీధర్ ఊర చెరువు మత్తడిని



పరిశీలించారు.కాగా గ్రామస్థులు బుధవారం పోచమ్మ బోనాలకు తరలి వెళ్ళే మార్గంలో చెరువు మత్తడి పడటంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.బోనాలకు వెళ్ళే మార్గంలో చిన్నపిల్లలను వెళ్లనీయకుండా జాగ్రత్త వహించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బెల్లయ్య నాయక్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు13 మేజర్ న్యూస్:79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ (ట్రైకార్) బెల్లయ్య నాయక్ ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం సూచించింది. వేడుకల కార్యక్రమంలో జాతీయ పతాక ఆవిష్కరణ, గౌరవ వందనం, సాంస్కృతిక ప్రదర్శనలు, విశిష్ట సేవలకుగాను అధికారులకు ప్రజలకు పురస్కార ప్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఆకేరు,పాలేరు పరివాహకాన్ని పర్యవేక్షించాలి**
**జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్రా**
**పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశాం:ఆర్డీవో గణేష్**



**మరిపెడ,ఆగస్టు 13,మేజర్ న్యూస్(సూర్య):** వాతవరణ శాఖ జిల్లాకు భారీ వర్ష సూచన ప్రకటించిన నేపథ్యంలో అధికారులతంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన మరిపెడ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా మరిపెడ మునిసిపాలిటీ పరిధిలో పూర్తి స్థాయిగా నిండి మత్తడి పోస్తున్న మాకుల పెద్ద చెరువును పరిశీలించారు. కట్ట సుందరీకరణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల వసతి గృహాన్ని సందర్శించి వంట శాలను పరిశీలించారు.వానా కాలం దృష్ట్యా పరిశుభ్ర వాతావరణంలో భోజనం ఏర్పాటు చేయాలని, నాణ్యమైన ఫుడ్ అందించాలన్నారు.అదే విధంగా సీతారం తండాను తొర్రుర్ ఆర్డీవో గణేష్ సందర్శించారు.తండా వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వరద ప్రవాహం అధికమైతే వెంటనే పునరా వాసకేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు.అదే విధంగా బాల్ని ధర్మారం గ్రామంలోని ముంపు ప్రాంత వాసులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి వెంట మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి,ఆర్ఐ శరత్ చంద్ర,ఎంపీడీవో వేణుగోపాల్,మున్సిపల్ కమిషనర్ విజయానంద్, మేనేజర్ శ్రీనివాస్, వార్డు అధికారి ఏకలవ్య, ఆయా శాఖల అధికారులు,సిబ్బంది ఉన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**గార్ల అగష్టు 13 మేజర్ న్యూస్ ( సూర్య )**

మహబూబాబాద్ జిల్లా లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులు వాగులు కాల్వలు పొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని బుధవారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ గార్ల మండలం లో ఉధృతంగా ప్రవహిస్తున్న పాకాల ఏరు రాంపురం చెక్ డ్యామ్ ను పెద్ద చెరువు పరిసర ప్రాంతాలను స్వయంగా సందర్శించి నీటి మట్టం ప్రవాహం ప్రమాద సూచన ప్రాంతాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ మాట్లాడుతూ నీటితో నిండిన మడుగులు చెరువులు వాగులు కాల్వలు దాటేందుకు ప్రయత్నించవద్దని వర్షాల సమయంలో విద్యుత్ తీగలు తెగిపోవడం చెట్లు కూలడం రహదారులు దెబ్బతినే అవకాశాలు ఉన్నందున జాగ్రత్తగా ఉండాలనిశిథిలావస్థలో ఉన్న ఇండ్ల నుంచి సురక్షితమైన ప్రాంతానికి వెళ్లాలని అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటికి రావద్దని ఇప్పటికే లోతట్టు ప్రాంతంలో ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా నీటి మట్టం పెరుగుతున్న ప్రాంతాల్లో క్రమం తప్పకుండా పహారా విధులు నిర్వహించాలని చెరువులు వాగులు బ్రిడ్జిలు వంటి ప్రమాదకర ప్రదేశాల వద్ద తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అత్యవసర పరిస్థితుల్లో రెస్క్యూ టీమ్‌లు అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచాలని స్థానిక ప్రజలకు మైక్ అనౌన్స్‌మెంట్స్ సోషల్ మీడియా ద్వారా నిరంతర సమాచారం అందించాలని విపత్తు నిర్వహణ విభాగంతో సమన్వయం చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక పోలీస్ అధికారులకు సిబ్బంది కి పలు సూచనలు చేశారు.ఈ పరిశీలనలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ వెంట డీఎస్పీ తిరుపతి రావు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ గార్ల ఎస్ఐ రియాజ్ పాషా బయ్యారం ఎస్ఐ తిరుపతి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కళాకారులకు డప్పుల పంపిణీ

**కేసముద్రం,ఆగస్టు 13:**

కేసముద్రం మున్సిపాలిటీ, ధన్నసరి గ్రామ పరిధిలో ఉన్న కళాకారులకు ధన్నసరి మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి దంపతులు బుధవారం దివంగత కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం డప్పులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాకుబ్ రెడ్డి , ఎడ్ల రవీందర్ రెడ్డి , కొండ శ్రీను, యూత్ సిరికొండ శ్రీకాంత్,ప్రశాంత్ రెడ్డి సోమ రాజేషపాల్గొన్నారు.

# సౌకర్యాల లేమితో ఆత్మకూరు కెనరా బ్యాంక్



**ఆత్మకూరు ఆగస్టు 13 మేజర్ న్యూస్ (సూర్య):**

బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో గల కెనరా బ్యాంకు వినియోగదారులకు శాపంగా మారుతుంది. ఆత్మకూరు ,కామారం, చౌళ్ళపల్లి ,ఆగ్రంపాడు ,తిరుమలగిరి ,కొత్తగట్టు, హౌస్బుసురుగు, కటాక్ష పూర్ ,సింగారం ,కాట్రపల్లి ,సాధన పల్లి ,తదితర గ్రామాలకు మహిళా సంఘాల కు రైతులకు డిపాజిటర్లకు మహిళా రుణాలకు రైతు రుణాలకు అడాప్షన్ బ్యాంకు గా ఉన్నది కెనరా బ్యాంక్. ఇన్ని గ్రామాల నుండి రైతులు మహిళా సంఘాలు, ఖాతాదారులు డిపాజిటర్లు ,విద్యార్థులు తదితరులకు ఈ బ్యాంకు లావాదేవీల గురించి వస్తు పోతువుంటారు. కానీ కెనరా బ్యాంకు యాజమాన్యం బ్యాంకులో తగిన వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. కెనరా బ్యాంకు యాజమాన్యం లావాదేవీలకు కౌంటరు ఒకటే పెట్టి వినియోగదారులను గంటల తరబడి దినమంతా నిలబెట్టి వికృత ఆనందం పొందుతున్నారు. ప్రతిరోజు ఎప్పటికప్పుడు వినియోగదారులను అంచనా వేస్తూ లావాదేవీలకు సరిపడా కౌంటర్లు పెంచుతూ వినియోగదారణమైన మాకు తగిన వసతులు కల్పించాల్సింది కల్పించడం లేదని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# రిపోర్టర్ నాగన్న తల్లి మృతి



**నర్సింహులపేట ఆగస్టు 13 సూర్యా మేజర్ న్యూస్.**

మండల నమస్తే తెలంగాణ పాత్రికేయులు సలుగు నాగన్న తల్లి జయమ్మ వారి స్వగ్రహములు కొమ్ములంచలో ఈరోజు ఉదయం మృతిచెందగా విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ఆమె భౌతికాయానికి పూలమాసా వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,జాటోతు దేవేందర్,కుంభం సువీర్ రెడ్డి,వెంకటేశ్వర్లు,మారపంగు వీరన్న,లింగ్యా నాయక్,హెూలీ నాయక్,సలుగు వెంకటేశ్వర్లు, రామన్న,యువజన నాయకులు సురేష్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి బోనాలు

**ఆత్మకూరు ఆగస్టు 13, మేజర్ న్యూస్ (సూర్య):**

బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న పోచమ్మ తల్లికి మహిళలు ఊరు వాడ ఏకమై బోనమెత్తారు. శ్రావణ బుధవారం కావడం మూలాన తల్లికి ఇష్టమైన రోజు కావడం పోచమ్మ బోనాలు అత్యంత భక్తిశ్రద్ధలతో డిజె పాట లతో డప్పు చప్పుల్లతో గావు పిల్లలు ఘటం కుండలు యాటపోతులతో పోచమ్మ తల్లి గుడికి సందడిగా చేరుకొని, పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# నూతన వధూవరులకు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం...

**కేసముద్రం,ఆగస్టు 13:**

కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామానికి చెందిన వివోఏ ల సంఘం మండల అధ్యక్షురాలు తీగల సునీత,శ్రీనివాస్ దంపతుల కుమార్తె మనస్విని వివాహం వరుడు ప్రశాంత్ గౌడ్ తో బుధవారం నర్సింహుల పేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరగగా గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహూకరించారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట కేసముద్రం మండల డీలర్ల సంఘం



అధ్యక్షులు గొర్రె వెంకన్న, వివోఏ లు మేడి లక్ష్మి ,చాగంటి శ్రీనివాస్, తీగల శ్రీనివాస్, మనోజ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సిపిఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి..

**కేసముద్రం,ఆగస్టు 13:**



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )రాష్ట్ర మహా సభలు ఈనెల20 నుండి 22 వరకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా లోని గాజుల రామారంలో జరుగుతున్నాయని ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ మత తత్వ విధానాలతో దేశంలో అరాచక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు.కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తుందని అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతును తన భూమిలో తానే కూలిగా మారే విధంగా తీసుకొచ్చింద న్నారు. నిరుద్యోగ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. నిత్యావసర సరుకుల ధరలను రోజురోజుకు పెంచడం వలన పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు అనేక రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై పెను భారం మోపుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి, కేంద్రం నుంచి బిజెపి సర్కార్ ను గద్దె దించేందుకు భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంద భాస్కర్, కాసు సాయి చరణ్, ఎస్.కె ఇమామ్, మదత నారాయణ, భూక్య శ్రీనివాస్,దల్వాయి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్..

**కేసముద్రం, ఆగస్టు 13:**



హైదరాబాద్,సాకేత్ కాప్రా లోని వోర్ల కన్వెన్షన్ లో 10 టీవీ కార్యాలయ సభ్యులు పులి రమేష్ గౌడ్ స్వరూప దంపతుల కుమార్తె శ్రీహారిక వివాహము వరుడు అఖిల్ సాయి తో బుధవారం జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరుల దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సమ్మయ్య గౌడ్ వెంట అశోక్ గౌడ్, చిలువేరు సాయి గౌడ్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## డప్పులు,టీషర్ట్స్ పంపిణీ

**కేసముద్రం:ఆగస్టు 13:**

వేం చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్ బుధవారం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ సురేష్ తో కలిసి కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి ఎస్సీ కాలనీలో డప్పులు, టీషర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డబ్బులు,టీషర్ట్స్ గ్రహీతలు వేం ట్రస్ట్ నిర్వాహకులు,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘం అధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ యాదగిరి,లింగాల సుమన్,కొండ పాపారావు, నర్ర అశోక్,కోసాని శ్రీధర్,అజీత్ రెడ్డి,శంకర్ లింగం, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొండేటి దీపక్, మహిపాల్ రెడ్డి,కాశబోయిన సంపత్, లింగాల ఐలయ్య,లింగాల కొమరయ్య, వెంకటయ్య, నర్సయ్య,రవీందర్ బాబు,సూరయ్య,రవి,కొమురయ్య, చిన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువకులను అరెస్ట్ చేసిన పోలీసులు




**జనగామ టౌన్ ఆగస్టు 13 మేజర్ న్యూస్ సూర్య**

నమ్మి వెంట వచ్చిన స్నేహితురాలి పై యువకులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. జనగామ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏసిపి పండరి చేతన్ తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ ప్రాంతానికి చెందిన ఓ బాధితురాలని స్నేహం ప్రేమ పేరుతో కార్లో ఎక్కించుకొని సూర్యాపేట రోడ్లో గల టీ వరల్డ్ వెనకాల ఉన్న ఒక రూమ్ లో ఒకరి తర్వాత ఒక అత్యాచారం చేశారు . ప్రేమ పేరుతో వంచించి గోవాకు తీసుకెళ్లి పలుమార్లు అఘాయిత్యం చేశారు.ఈ విషయాన్ని నిందితులు ఒప్పుకున్నారు.ఈ విషయం తెలిసిన బాధితురాలు యొక్క చిన్నమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి చిన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఈ అత్యాచారానికి పాల్పడిన 10మంది నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్కు తరలించారు. పై నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ ఇన్స్పెక్టర్. దామోదర్ రెడ్డి, ఎస్ ఐ భరత్, మరియు ఎన్ చెన్నకేశవులు, కానిస్టేబుల్లు, రామ క్రిష్ణ,కరుణాకర్, .క్రిష్ణ,మహేందర్, అరవింద్, చరణ్, ఏపీసీ ఆఫీస్ ఆఫీస్ రైటర్ – మాధవ్ కుమార్, అర్చన మరియు సల్మాన్. నాగేష్ లను కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ అభినందించినారు.

# అర్పనపల్లి వట్టివాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి




**కేసముద్రం, ఆగస్టు 13:**

కేసముద్రం మండలం అర్పనపెల్లి వట్టి వాగుపై హై లెవెల్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్ చేశారు.సీపీఎం పార్టీ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వట్టి వాగును సందర్శించి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అర్పణపల్లి గ్రామంలో వట్టి వాగు పై లో లెవెల్ వంతెన ఉండడం వల్ల వర్షాకాలం వరద ఉధృతి పెరిగితే కేసముద్రం గూడూరు మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,గతంలో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం వల్ల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయలు నిధులు కేటాయించినప్పటికీ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించలేదని ఆరోపించారు.ఈ వర్షాకాలం నీటి ప్రవాహ ఉధృతి వల్ల ఉప్పరపల్లి, అర్పణ పెల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతుల పంట పొలాలలో ఇసుక మేటలు పెట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి టెండర్లకు ఆహ్వానించి, బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్ రెడ్డి, చాగంటి కిషన్,మోడెం వెంకటేశ్వర్లు,కావేటి నరసయ్య, నీరుటి జలంధర్,తాడబోయిన శ్రీశైలం,జల్లె జయరాజ్, అల్లుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య, జాటోత్ వెంకన్న, ఎల్లయ్య లపాల్గొన్నారు.

# ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం..

**కేసముద్రం, ఆగస్టు 13:**



ఆగస్టు 15వ, తేదీన నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమములో భాగంగా బుధవారం భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నుండి స్వామి వివేకానంద విగ్రహం వరకు 100 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమం అనంతరం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా' ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని, జాతీయ పతాక స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం లో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రదర్శన వలన యువత, విద్యార్థులకు దేశంపై భక్తి భావన కలుగుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయు లంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలని,కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయ వంతం చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందని పేర్కొన్నారు.స్వాతంత్ర్య స్ఫూర్తిని భావితరాలకు అందించా లన్న ఉద్దేశ్యంతో ప్రతి ఇంట త్రివర్ణ పతాకాన్ని ఆగస్టు 15వ తేదీన ఎగురవేయాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టడం స్వాతంత్ర దినోత్సవ ఔన్నత్యాన్ని ప్రస్ఫుట పరిచిందని అన్నారు. గడిచిన 78 ఏళ్లుగా అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ భారతదేశం ఎంతో ఘననీయమైన అభివృద్ధి సాధించిందని, ఇదే ఒరవడితో మరింత ముందుకు సాగాలని పార్టీ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి ,బోనగిరి ఉపేందర్, సీనియర్ నాయకులు,గాంతి వెంకట్ రెడ్డి, లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీ నారాయణ, మహమ్మద్ ఖాసీం, మల్యాల రాములు,మండల నాయకులు ఎలబొయిన, కర్ణాకర్,చేలగోల వెంకటేష్ జాతోత్, రమేష్, సింగంశెట్టి మధుకర్, బానోత్ సంపత్ , వెంకటగిరి వెంకన్న,కంచు సురేందర్, జుజ్జూరు వీరభద్ర చారి, జాటోత్ గణేష్, ఇండ్ల వెంకన్న, తవిడిశెట్టి కరుణాకర్, గుంజ శ్రీనివాస్ రావు, బెజ్జం సురేష్, పల్సర్ రవీందర్ గౌడ్, బొల్లోజు వీరన్న చారి, కొడకండ్ల సంపత్ రెడ్డి,ఉపేందర్ తోపాటు డిగ్రీ,జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అవయవ దానానికి ముందుకు రావాలి




## డాక్టర్ బి. వీరన్న

**మహబూబాబాద్ ఆగస్టు 13 మేజర్ న్యూస్ (సూర్య)**

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవయవదానం,భావి వైద్యుల పరీక్షల కోసం పార్థివ దేహాలను మెడికల్ కళాశాలకు అందజేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ అవయవదాన దినోత్సవం పురస్కరించుకొని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో రక్త, నేత్ర, అవయవ, శరీర దానంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో విపత్కర పరిస్థితుల్లో అనేక వైద్య సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం లక్షలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఎదురు చూస్తున్నారని అన్నారు. అలాంటి వారికి రక్తం ఇవ్వడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. అలాగే కంటి చూపు సమస్యలు ఎక్కువగా ఎదుర్కొనే వారికి మరణానంతరం నేత్రదానం చేయడం వల్ల ఇద్దరికీ కంటి చూపు వస్తుందని తెలిపారు. వివిధ రకాల జబ్బులతో అవయవాలు సక్రమంగా పని చేయని వారికి అవయవాలు దానం చేయడం ద్వారా వారికి పునర్జన్మ లభిస్తుందని పేర్కొన్నారు. మరణానంతరం కూడా సమాజానికి ఫార్థివదేహం మెడికల్ కళాశాలకు అందించడం వల్ల బావి వైద్యులైన మెడికల్ విద్యార్థులకు శవంద్వారా వైద్య విద్య బోధన జరుగుతుందని వెల్లడించారు. మరణించిన తర్వాత కూడా సమాజానికి వారి మృతదేహాలు ద్వారా సేవ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన గార్లపాటి రవితా మహిపాల్ రెడ్డి తన మరణానంతరం మహబూబాబాద్ మెడికల్ కాలేజీకి మృతదేహాన్ని అందించేందుకు తన అంగీకార పత్రాన్ని అందజేశారు. వరంగల్ రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ బండి మన్మోహన్ రెడ్డి,బండి వాసు, బండి రమా దేవిలు కూడా తమ మరణానంతరం మెడికల్ కాలేజీకి బాడీలు అంద చేసేందుకు అంగీకార పత్రాలు అందించారు. ఇంకా కార్యక్రమంలో సీనియర్ క్లబ్ సభ్యులు పీ. వీ. ప్రసాద్, క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, గార్లపాటి రవిత ప్రసంగించారు. కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ పీ. ఎస్. టీలు కట్ల వెంకన్న, గార్లపాటి జయపాల్ రెడ్డి, ఖాసిం, క్లబ్ సభ్యులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, మాలె కాశీనాథ్, సాదుల సురేష్, కొండపల్లి శ్రీలత, కాలనీ వాసులు కాలసాని బుచ్చిరెడ్డి, జి. మోహన్ రెడ్డి, ఆర్. వెంకట్ రెడ్డి, బాలునాయక్, యాదగిరి, చలువాది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై వరి నాట్లు వేసి స్థానికుల నిరసన

**-రోడ్డుకు అడ్డంగా చింత మొద్దులతో నిరసన.**

**-నిరసన కారులకు నచ్చ చెప్పిన ఎస్ఐ**



**బయ్యారం, మేజర్. న్యూస్. సూర్య,ఆగస్టు 13.**

మండల కేంద్రంలోని రామచంద్రపురం వెళ్లే ప్రధాన రహదారిలో రుద్రమదేవి వీధి, బండ్లమాంబ గుడి సమీపంలో రోడ్డు అద్వాన స్థితికి చేరి పట్టించుకునే నాథుడు లేక అటువైపు వెళ్లే వాహనదారులు అబ్బే.. ఇది రోడ్డేనా అని ముచ్చటించుకుంటున్నారు.రోడ్డు మారమ్మత్తులపై కాలనీ వాసులు అధికారులకు అనేక సార్లు పిర్యాదు చేసినా..రోడ్డు మరమ్మత్తులు చేయకపోవడంతో బుధవారం బురదమయం అయిన రోడ్డుపై చింత మొద్దులు అడ్డుగా పెట్టి బురదలో వరి నాట్లు వేసి తమ నిరసన వ్యక్తం చేశారు.ట్రాఫిక్ అంతరాయం గురించి తెలుసుకున్న స్థానిక ఎస్సై తిరుపతి సంఘటనా స్థలానికి చేరుకొని రోడ్డుపై దుంగలు పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులైన బైరు అర్జున్, వీరభద్రం,దేశాయి రాము,నాగేష్,అర్జున్, బిక్షం, నాగేశ్వరరావులకు నచ్చజెప్పి,రోడ్డు మర మ్మతులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని హామి ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి రోడ్డు మరమ్మతులు త్వరగా చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఆర్అండ్ బి అధికారులతో చరవాణిలో మాట్లాడినట్లు తెలిపారు.





# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మహబూబాబాద్ ఆగష్టు 13 మేజర్ న్యూస్ (సూర్య)**

రాష్ట్రంలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లే ప్రమాదం ఉన్నందున ఎవరూ వాటిని దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు ఎవరైనా ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను నిరంతరం పర్యవేక్షణ జరిపేలా ఆదేశాలు జారీ చేశారన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధి లో వాగులు అధికంగా ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేసేందుకు కలెక్టర్లు జిల్లా అధికారులతో మాట్లాడి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరామని తెలిపారు. అధికారులతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి, వారు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆశ వర్కర్ల సమస్యల పై ప్రభుత్వ ముఖ్య సలహాదారుని కలిసిన ఐ ఎన్ టి యుసి

**జనగామ టౌన్ ఆగస్టు 13 మేజర్ న్యూస్ సూర్య**



ఆశ వర్కర్ల సమస్యల పై ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేంనరేందర్ రెడ్డి ని గచ్చిబౌళి రోలింగ్ హిల్స్ నివాసంలో కలిసిన ఐ ఎన్ టి యుసి అనుబంధ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కూర వెంకన్న మరియు రాష్ట్ర అధ్యక్షురాలు మైముద ప్రధాన కార్యదర్శి ధర్మాశ్రీదేవి రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు లింగం పెల్లి శోభాఆశ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కలవడం జరిగింది జులై నెల జీతం వెంటనే ఆశా వర్కర్ల అకౌంట్స్ కు వేయలని కోరడం జరిగింది సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి మీ బడ్జెట్ కు లోటు లేదు జీతాలు ఆపేదేమి లేదు పడతాయి అని సీఎం దృష్టికి కూడా తీసుకు వెళ్తానని తెలిపారు అదె విదంగా ఆశ వర్కర్ల అని సమస్యల పై వినతి పత్రం ఇచ్చి పలు సమస్యలపై చర్చించడం కూడా జరిగింది వినతిపత్రంలోని ప్రధానడిమాండ్ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ విడుదల చేసిన అటువంటి జీవో కాపీ ని చూపించి ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణ ఆశా వర్కర్ల కు కూడా జీవో విడుదల చేయాలని కోరడం జరిగింది పదేనిమీదివేలు జీతంఉద్యోగ భద్రత రిటేర్ మెంట్ బెనిఫ్ట్ , పెన్షన్ ప్రకటించెవరకు పదవి విరమణ ఉండరాదు ఈ ఎస్ ఐ పి ఎఫ్ జారి చేయాలి కొత్త ఆశ నియమఖం చేసి ప్రస్తుతం విధులునిర్వహిస్తున్న ఆశాలకుపని భారం తగించాలి అరులైన ఆశ వర్కర్లను ఏఎన్ఎం జిఎన్ఎమ్ పోస్టులలో నియామకం చేయాలి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలి.ఆశవర్కర్లనుమూడవ తరగతి ఉద్యోగులు గా గుర్తించాలి పలు అంశాల పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**ఆత్మకూరు ఆగస్టు 13, మేజర్ న్యూస్ (సూర్య):**

శ్రావణ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరులో బోనాలు ఎత్తుకొని పోయి పోచమ్మ దేవాలయంలో భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మహిళలు అందరూ ఒకేసారి ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాలు తయారు చేసుకుని. పిల్లా పాపలతో కలిసి యాటపోతులు, కోళ్లను, బెల్లం పానకం, కళ్ళు కావడీలతో డప్పు చప్పులు మేల తాళాలతో తరలి వెళ్లారు. చల్లంగా చూడాలని చల్లని తల్లి పోచమ్మ మీ అనుగ్రహంతో మా పిల్ల పాపలు ఉన్నత ఉద్యోగాలు, ఆయురారోగ్యాలు పాడిపంటలతో తులతూగాలని మనసారా వేడుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

**పాలకుర్తి ఆగస్ట్ 13 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త ఆర్ ఆర్ పాన్ షాప్ అధినేత,నంద్యాల నీరజ-ఉమాకర్ కూతురు,ప్రత్యుష- శ్రవణ్ వివాహం పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో జరగగా ఇట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గూడూరు లెనిన్ మరియు రిస్క్ సభ్యులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు చెరిపల్లి అశోక్, గుమ్మడిరాజుల సాంబయ్య ,బండిపల్లి మధు, అబ్బోజు యాకస్వామి, గజ్జి సంతోష్, గాదెపాక కిరణ్, మామిండ్ల రమేష్ రాజా, కమ్మగాని వెంకన్న, కోతి సుధాకర్, రమేశ్,జమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ రోడ్ నిర్మాణం కోసం ఎమ్మెల్యేను కోరిన పొట్లపల్లి శ్రీధరరావు

**స్టేషన్ ఘనపూర్, (చిల్పూర్),ఆగస్టు 13,మేజర్ న్యూస్(సూర్య):**



జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని దేశాయితండా, పల్లగుట్ట, కృష్ణాజిగూడెం,ఫతేపూర్,గార్లగడ్డతండా గ్రామాల మధ్య హెచ్ ఏ ఎం పథకం క్రింద డబుల్ రోడ్ నిర్మాణం చేపట్టాలని మాజీ ఉపముఖ్య మంత్రి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని బుధవారం ఆయా గ్రామస్తులతో పాటు చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కోరారు. 1997 లో కడియం నాయకత్వంలో అన్ని గ్రామాలకు రహదారి మంజూరై నిర్మించ బడ్డాయని పేర్కొన్నారు.ఆయన చేసిన అభివృద్ధి వల్ల గ్రామాలకు అపారమైన లాభం చేకూరిందని తెలిపారు.ప్రస్తుతం జనాభా పెరుగుదలతో పాటు వాహనాల రాకపోకలు పెరిగాయని పల్లగుట్ట క్రాస్ రోడ్డు నుంచి మల్లన్న గండి వరకు వాహనాల రాకపోకలకు రహదారి సరిపోవడం లేదని అన్నారు.ఈ పరిస్థితి దృష్టిలో ఉంచుకుని హైబ్రిడ్ అన్యుటి మోడల్ రోడ్డు పథకం క్రింద తమ గ్రామాలకు డబుల్ రోడ్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందని గ్రామస్తులు అలాగే చైర్మన్శ్రీధరరావు తెలిపారు.

## కరుణించిన వరుణుడు

**దేవరుప్పుల ఆగస్టు 13 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండల వ్యాప్తంగా సాగునీరు లేక అన్నదాతలు దిగాలుగా ఆకాశం వైపు చూస్తున్న వేళ, వేసిన పంట దక్కుతుందా అని.. ఇంకా చేయాల్సిన సాగుభూమి ఎంతో ఉందిని ఆందోళన చెందుతున్న సమయంలో.. వరుణ దేవుడు సరిగ్గా ఆ రైతుల గోడు విన్నాడు కావచ్చు.. కొద్దిగా ఆలస్యంగా వరుణుడు కరుణించిన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. వరుణుడు కరుణ చూపాడు. ఊహించని విధంగా భారీ వర్షం కురిసింది. ప్రతిరోజు ఓ మోస్తరుగా వర్షం పడుతూనే ఉండటంతో రైతులలో ఆశలు చిగురించాయి. వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. చెరువులు, కుండలు, చెక్ డ్యామ్ లు, కాల్వలు కళకళలాడుతున్నాయి.

## ఖేల్లో ఇండియా నేషనల్ కి సెలెక్ట్ అయినా జనగామ జిల్లా బాశెట్టి వై విజ్ఞ

**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్టు13):-**

హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు.జనగామ జిల్లాకి చెందిన భశెట్టి వై విజ్ఞ గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ కి సెలెక్ట్ కావడం జరిగింది. జనగామ జిల్లా టైక్వాండో అధ్యక్షులు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏకశిలా పబ్లిక్ స్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతున్న వైవిజ్ఞా ఖేల్ లో ఇండియా టైక్వాండో లో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ కి సెలెక్ట్ అయినందు కు జనగామ జిల్లా పేరుని నిలబెట్టిన వైవిజ్ఞాకి వారి తల్లిదండ్రులకు అభినందించారు. మాస్టర్ ఎండి అబ్బాస్ మాట్లాడుతూ వై విజ్ఞ నేషనల్ లో కూడా గోల్డ్ మెడల్ సాధించాలని ఆశిస్తున్నాము. మాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు,





## వరంగల్ మెడికవర్ హస్పిటల్లో అత్యంత సంక్లిష్టమైన టిఏవిఆర్

# ప్రక్రియ విజయవంతం

## రోగి ప్రాణాలను కాపాడిన వైద్యులు



**వరంగల్, ఆగస్టు 13, మేజర్ న్యూస్ సూర్య**

వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ లో అత్యంత సంక్లిష్టమైన టి ఏ వి ఆర్ ప్రక్రియ విజయవంతం కావడమే కాకుండా రోగి ప్రాణాలను వైద్యులు కాపాడారు.వరంగల్ ప్రాంతంలో గుండె చికిత్సలో ఒక కీలక మైలురాయిగా, మెడికవర్ హాస్పిటల్స్ నిలిచింది. అధునాతన గుండె వైఫల్యంతో బాధపడుతున్న 71 సంవత్సరాల వ్యక్తికి టీఎవిఐ /టిఏవిఆర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రక్రియతో ఆ వ్యక్తికి అత్యంత ప్రమాదకరమైన ఓపెన్-హార్ట్ సర్జరీ అవసరం లేకుండా పోయింది. ఈ సంక్లిష్టమైన, ప్రాణాలను రక్షించే ప్రక్రియను మెడికవర్ హాస్పిటల్స్ చీఫ్ ఆఫ్ కార్డియాలజీ , డైరెక్టర్, స్ట్రక్చరల్ హార్ట్ , అడ్వాన్స్డ్ కరోనరీ ఇంటర్వెన్షన్స్ అయిన డాక్టర్ ప్రమోద్ కుమార్ కుచులకంటి నేతృత్వంలో నిర్వహించారు. వరంగల్‌కు చెందిన 71 సంవత్సరాల రోగి గత మూడు సంవత్సరాలుగా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు, ఛాతీ నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. వైద్య పరీక్షల అనంతరం ఆయనకు తీవ్రమైన కాల్షిఫిక్ ఏయోర్టిక్ స్టెనోసిస్ (గుండెలోని ప్రధాన కవాటం ఇరుకై, కాల్షియం పేరుకుపోవడం) ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఆసుపత్రిలో చేరినప్పుడు ఆ రోగికి తీవ్రమైన శ్వాస ఆడకపోవడం, ఛాతీ నొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలతో పాటు కిడ్నీ, కాలేయ సంబంధిత సమస్యలు కూడా ఉన్నాయి. “వయసు, ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా ఆయనకు శస్త్రచికిత్స చేయడం చాలా ప్రమాదకరమని భావించాం. అందుకే మేము టి ఏ వి ఐ ప్రక్రియను ఎంచుకున్నాము. ఛాతీని తెరవకుండా, గుండె కండరాలను కోయకుండా స్థానిక మత్తుతో తొడ భాగంలోని ధమని ద్వారా ఈ ప్రక్రియను నిర్వహించాము,” అని డాక్టర్ ప్రమోద్ వివరించారు.

టిఏవిఐ, టిఏవిఆర్ గురించి...

టి ఏవి ఐ అనేది అధిక శస్త్రచికిత్స ప్రమాదం ఉన్న రోగుల కోసం ఉద్దేశించిన ఒక అధునాతన, కనీస కోతతో కూడిన కవాట మార్పిడి పద్ధతి. ఇది సాంప్రదాయ ఓపెన్-హార్ట్ సర్జరీతో పోలిస్తే వేగవంతమైన కోలుకోవడం, తక్కువ నొప్పి, ఆసుపత్రిలో తక్కువ రోజులు ఉండటం, అలాగే జీవితాంతం రక్తం పలుచబడటానికి మందులు వాడాల్సిన అవసరం లేకపోవడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. సాధారణంగా మెట్రో నగరాల్లో మాత్రమే లభించే ఈ ఆధునిక చికిత్స ఇప్పుడు వరంగల్‌లోనే అందుబాటులో ఉంది.రోగి మరుసటి రోజే నడవగలిగారు, 48 గంటల్లో డిశ్చార్జ్ అయ్యారు. వరంగల్‌లో ఈ సదుపాయం అందుబాటులో ఉండటంతో, స్థానిక రోగులు హైదరాబాద్ లేదా ఇతర ప్రధాన నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రపంచ స్థాయి గుండె చికిత్సను తమ ఇంటి దగ్గరే పొందగలుగు తున్నారు” అని డాక్టర్ ప్రమోద్ తెలిపారు.మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్, అనుభవజ్ఞులైన వైద్య బృందాలు, అధునాతన మౌలిక సదుపాయాలు, అత్యవసర గుండె సేవల ద్వారా ఈ ప్రాంతంలోని రోగులకు అత్యుత్తమ వైద్య సంరక్షణను అందిస్తూ అగ్రగామిగా నిలుస్తోంది. తనకు రెండో జీవితాన్ని ప్రసాదించినందుకు డాక్టర్ ప్రమోద్ మరియు ఆయన బృందానికి రోగి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వరద ఉధృతికి ధ్వంసమైన రోడ్డుకు మరమ్మత్తులు

**నెల్లికుదురు ఆగస్టు 13 మేజర్ న్యూస్ (సూర్య)**

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెరిగిన వరదఉధృతికివావిలాల శివారు కాజ్వే వద్దరోడ్డు కొట్టుకుపోవడంతో వెంటనే స్పందించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ బుధవారంసంబంధిత అధికారులతోచర్చించి వెంటనే ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తులను చేపట్టారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా నాయకులు గోగుల అశోక్ యాదవ్ మాట్లాడుతూప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండావెంటనే స్పందించి చర్యలు తీసుకోవడంకాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు.వెంటనే చర్యలు చేపట్టినందుకు ఎమ్మెల్యే మురళి నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోనేషనల్ హైవే ఏఈ ప్రేమ్ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ సయ్యద్ జాగిర్,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వెంకన్న, కార్యకర్తలు శేఖర్, యాకన్న,సతీష్,ఉమేష్,శ్రీకాంత్,ప్రశాంత్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## అవయవాలు దానం చేద్దాం..మరొకరికి బతుకునిద్దాం.. -సూరం సుధాకర్ రెడ్డి.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 13.**



మనం మట్టిలో కలిసిపోకముందే మన అవయవాలను మరికొందరికి దానం చేసి ప్రాణం పోయవచ్చని బుధవారం అవయవదాన దినోత్సవం సందర్భంగా సూరం సుధాకర్ రెడ్డి అన్నారు.అవయవదానం వల్ల ఒక్కరు పదుల సంఖ్యలో జీవితాలను నిలబెట్టవచ్చనే నిజం మనలో చాలా మందికి తెలియదు.అవయవదానంపై సరైన అవగాహన లేకపోవడం కారణంగా ఏ కారణంగా చనిపోయినా మనం మట్టిలో కలిసిపోతున్నామే కానీ, మరొకరి జీవితాన్ని నిలపవచ్చునని ఆలోచించడం లేదు.అవయవదానంపై మనలో చాలా మందికి సరైన అవగాహన లేదు.నిజానికి ఏ వయసు వారైనా అవయవదానం చేయవచ్చు.18 ఏండ్లలోపు వారు తల్లిదండ్రుల అనుమతితో ఈ బృహత్ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. అవయవదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా జీవన్‌దాన్ అనే సంస్థను ఏర్పాటు చేసిందని, అవయవాలు కావాల్సిన వారు ఈ సంస్థలో తమ పేర్లను నమోదు చేసుకోవాలి.ప్రాధాన్యతాక్రమం ఆధారంగా సేకరించిన అవయవాలను నిపుణుల పర్యవేక్షణలో అందిస్తారు. అలాగే, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెడ్‌గా వైద్యులు ప్రకటించిన వారి కుటుంబీకులు కూడా ఈ సంస్థను సంప్రదించి తమ వారి అవయవాలను దానం చేస్తారు. కొన్నిసార్లు జీవన్‌దాన్ సభ్యులే ఇలాంటి వారిని గుర్తించి వారి అనుమతితో అవయవాలను సేకరిస్తారు.

## బీసీ యువజన సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పాండవుల సురేందర్

పోచన్నపల్లి, ఆగస్టు 13, మేజర్ న్యూస్ (సూర్య).



హన్మకొండ వడ్డేపల్లికి చెందిన పాండవుల సురేందర్ ముదిరాజునుబీసీ యువజన సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నియమక పత్రం అందజేయడం జరిగింది.సురేందర్ మాట్లాడుతూ..గత 10 ఏళ్ల నుండి ముదిరాజ్, బీసీ కులాల ఐక్యత కోసం చేస్తున్న కృషిని గుర్తించి నన్ను బీసీ యువజన సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వరంగల్ ఉమ్మడి జిల్లాలో బీసీ కులాలలో ఐక్యత కోసం, రాబోయే స్థానిక ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో బీసీలు ఎక్కువ సంఖ్యలో సీట్లు సాధించేందుకు కృషి చేస్తానన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి ఆగస్టు 13 మేజర్ న్యూస్ (సూర్య)



పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త ఆర్, ఆర్ పాన్ షాప్ అధినేత,నంద్యాల నీరజ–ఉమాకర్ ల కూతురు,ప్రత్యూష– శ్రవణ్ ల వివాహం పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో జరగగా ఇట్టి వివాహ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట పాలకుర్తి మండల %దీ=ా% పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పార్టీ ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, పార్టీ నాయకులు కందుకూరి రాజేంద్ర చారి,కోలా నారాయణ,కూటికంటి నరేష్, మామిండ్ల శోభన్ బాబు,బానోత్ మహేందర్ నాయక్, లాకావత్ వెంకట్ నాయక్,గాదేపాక శ్రీనివాస్,ఎడవెల్లి రమేష్,ఎండీ రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## 20న శ్రీ లక్కాకులమ్మ జాతర బ్రహ్మోత్సవాలు

భీమదేవరపల్లి, ఆగస్టు 13(మేజర్ న్యూస్ సూర్య):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ లక్కాకులమ్మ పురాతన దేవాలయంలో ప్రతి యేడు శ్రావణ మాసంలో జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా లక్కాకులమ్మ జాతర బ్రహ్మోత్సవాల పోస్టర్ ను కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. 20న మహాగణపతి పూజతో జాతర ప్రారంభమై, 21న అమ్మవారికి అష్టోత్తర సహస్ర నామార్చనలు, అభిషేకములు, నిత్య కుంకుమ పూజలు, ముడుపులు సమర్పించుట, 22 న అమ్మవారికి అలంకరణ, ప్రత్యేక ముడుపులు, తీర్థ ప్రసాదాలు అందించనున్నారు. జాతర బ్రహ్మోత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో జాతర వ్యవస్థాపకులు కుక్కమూడి ప్రభుదాస్, అధ్యక్షులు రవీందర్, చల్లూరి రవీందర్, రాంపల్లి రాజ వీరాచారి, గడల రాజయ్య, కొమురయ్య, వీరస్వామి, కనకయ్య, శ్రీధర్, ప్రభాకర్, కుమారస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హర్ గర్ తిరంగా ఉత్సవాలు



కొత్తగూడ ఆగస్టు 13 (మేజర్ న్యూస్ (సూర్య)

79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించటం జరిగింది . ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకొని ప్రపంచ దేశానికి భారతదేశం యొక్క శక్తిని చాటిన సైనికుల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన సైనికుల వీరత్వానికి ఆపరేషన్ సింధూర్ పట్ల గర్వంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుదాం అని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యం లో భారత దేశం విశ్వ గురుగా ఆవిర్భవించి ప్రపంచదేశాలు అన్ని కూడా భారత దేశానికి తలవంచే పరిస్థితి ఉంది అని అన్నారు మేకిన్ ఇండియాతో ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా భారత దేశం నిలవడం మనందరి ఉమ్మడి విజయం అని పేర్కొన్నారు. భారత సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు ప్రపంచ దేశాలలో కూడా ఈరోజు జైశ్రీరామ్ అనే నినాదాలతో రామ నామం ఉండాలని కోరుకుంటూ ప్రపంచ దేశాలు కూడా హిందుత్వాన్ని స్వీకరించిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలను దేశభక్తిని ప్రతి ఒక్క భారత పౌరునికి అంకితం చేసే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు పరిపాలన చేస్తున్నారని అన్నారు ఐదు సంవత్సరాల రామ జన్మభూమి పరిష్కారం చేసిన ఘనత మోడీది అని అన్నారు త్రిపుల్ తలాక్ ఆర్టికల్ 370 వంటి పరిష్కారాలను సుమాయాచంగా పరిష్కరించిన ఘనత మోదీ అని అన్నారు భారతీయ జనతా పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేయదని దేశం కోసం ధర్మం కోసం సనాతన ధర్మాన్ని కాపాడడం కోసం భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని అన్నారు ఈరోజు ఆపరేషన్ సింధూర్ విజయాలతో ప్రపంచ దేశాలకు కూడా భారతదేశం యొక్క ధైర్య సాహసాలను ప్రపంచ దేశాలకు చూపించిన ఘనత భారత సైన్యందని అన్నారు. భారతదేశాన్ని హిందూ భారతదేశంగా తీర్చిదిద్దడమే భారతీయ జనతా పార్టీ యొక్క అంతిమ లక్ష్యం అనే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, జిల్లా నాయకులు వాసం మునిందర్, తోటకూరి మధు, స్వామి నాయక్, సిరబోయిన యకయ్య, గంగాపూరం భిక్షపతి, కొట్టె శ్రీనివాస్, పెనక రామన్నరూప్లా, అనిల్,నరేంద్ర విజయ్, పరుశు రాం, బోడ సుమన్, మరియు గంగారా%శీ% మండల అధ్యక్షుడు నరేందర్, జాడి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# బహుళ జాతి శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య




పాలకుర్తి ఆగస్టు 13 మేజర్ న్యూస్ (సూర్య)

క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్ బహుళ జాతి శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య అన్నారు.బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధరలు చట్టం చేయాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకువచ్చి సంపదను వారికి దోచి పెట్టే విధంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, పేదల సంపదను దోచుకుంటున్న కార్పొరేట్లను తరిమికొట్టి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడంతో పాటు గ్రామీణ పేదలను రక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు దేశంలోకి వస్తే ఇక్కడి రైతులు పండించే గోధుమలు, మొక్కజొన్న ఇతర ఉత్పత్తులు కొనుగోలు దెబ్బతింటాయని మన ఆహార భద్రతకే ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని వారన్నారు. మరోపక్క ఆహారభద్రలో భాగంగా ఇకపై సరుకులు ఇవ్వకుండా నగదు బదులు చేయాలని చూస్తుందని చెప్పారు. అంబానీ, అదాని ఆస్తులను మరింత పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తుందని విమర్శించారు, వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులు వస్తే తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం, రాష్ట్ర నాయకులు సోమ అశోక్ బాబు, రైతు సంఘం మండల అధ్యక్షులు బచ్చు శ్రీలత, వేల్పుల సంపత్, నాయిని శ్రీను, గుండె సోమయ్య, ముక్కెర గంగరాజు, కోటేశ్వర్, వేణు, సతీష్, వేల్పుల రవి, బత్తిని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# "తల్లి"కి నైవేద్యం "బోనం"

- ధూప దీప నైవేద్యం "ముత్యాలమ్మ" తల్లికి సమర్పణ.
- -సాంప్రదాయ పద్ధతిలో ఆడపడుచులు బోనం చెల్లింపు.
- -ఆయురారోగ్యాలతో,పాడి పశుసంపదలతో విలసిల్లాలని మొక్కులు.
- -గ్రామ దేవతలను తలుచుకున్న ప్రజానీకం.
- -వడ్డేకొత్తపల్లిలో ఘనంగా బోనాల పండుగ.





**పెద్దవంగర, ఆగస్టు 13, (సూర్య న్యూస్)**

ధూప దీప నైవేద్యాలతో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి గ్రామ ప్రజలు బోనం సమర్పించారు. బుధవారం మండలంలోని వడ్డకొత్తపల్లి గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులతో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లికి నైవేద్యంగా బోనాన్ని సమర్పించారు ఈ సందర్భంగా బైండ్ల పూజారి పరుశరాములు ముత్యాలమ్మ తల్లికి పట్నం వేశారు,గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పశు సంపదలతో పాటు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,ఆర్థికాభివృద్ధిని కలుగచేయాలని ఆ తల్లిని వేడుకున్నారు. ఆషాఢ మాసం బోనాల తర్వాత గ్రామాలలో జరిగే గ్రామదేవతల బోనాల పండుగ శ్రావణ మాసంలో జరుగుతున్న సందర్భంగా మండలంలోని పెద్దవంగర మండల కేంద్రంతో పాటు పోచారం, వడ్డేకొత్తల్లి గ్రామాలలో బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి, గంగాధరి మురళి, సుధాకర్, సాయి, కనకమ్మ,వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గీతన్న చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**పెద్దవంగర, ఆగస్టు 13, (సూర్య న్యూస్)**



గీతన్నల డిమాండ్లను నెరవేర్చాలనే ఉద్దేశంతో జరుపుతున్న గీతన్న చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గునిగంటి మోహన్ అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో బుధవారం కల్లుగీత కార్మిక సంఘం సమీక్ష సమావేశం జరిగింది ఈనెల 16వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణతో పాటు,గీతన్న చైతన్య యాత్ర కార్యక్రమానికి ప్రతి ఒక్క గౌడన్న హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంగం మండల అధ్యక్షుడు ఆనపురం రవి,సుధాకర్, వెంకన్న, ప్రసాద్, దీకొండ వెంకన్న, వీరన్న, అనపురం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ రైతు బీమా చేసుకోవాలి

**మహబూబాబాద్ ఆగష్టు 13 మేజర్ న్యూస్ (సూర్య)**



నియోజకవర్గంలోని రైతులందరూ రైతు బీమా చేసుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం రైతులందరికీ 5 లక్షల రూపాయల రైతు బీమా కల్పించిందన్నారు. రైతులు18 ు 59 సంవత్సరములు (14-08-1966 నుంచి 14-08-2007 మధ్యలో పుట్టిన వారు) అర్హులని తెలిపారు. కొత్తగా పాస్ బుక్ 05 జులై 2025 వరకు పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులందరూ అర్హులన్నారు. గత సంవత్సరం బీమా చేసుకున్న రైతులు నామిని పేరు కానీ ఏదైనా కరెక్షన్స్ కానీ ఉంటే సరి చేసుకోవాలనుకుంటే మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, నామిని ఆధార్ నంబరు, జిరాక్స్ ప్రతుల వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా వ్యవసాయ అధికారికి ఆగస్టు 14వ తేదీ లోగా సమర్పించాలన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలు నిర్లక్ష్యానికి గురి

### జెస్కో ఫౌండర్ ఆవేదన

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి, ఆగస్టు 13):-**

జనగామ జిల్లా నర్మెట్ట మండలం స్థానిక ఎం ఆర్ ఓ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలు గోడలపై గౌరవప్రదంగా ఉంచబడాల్సిన చోట, ఒక మూలగదిలో నేలపై పడేసి శిధిలావస్థలో ఉంచిన దృశ్యం వెలుగులోకి వచ్చింది. దుమ్ము, తుప్పు పట్టిన పరికరాల పక్కన, చింపబడ్డ కాగితాల మధ్య ఈ మహనీయుల చిత్రాలు ఉండటం చూసి స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.జనగాం విద్యా సామాజిక పౌర సేవా సంస్థ (జెస్కో నిర్మాణం లో ఉన్నది ) వ్యవస్థాపకుడు మొహమ్మద్ థఫ్జిల్ మాట్లాడుతూ "నేను ఒక సంస్థ వ్యవస్థాపకుడిగా మాత్రమే కాదు, ఒక పౌరుడిగా కూడా ఈ దృశ్యం చూసి మండి పడ్డాను. ఈ మహనీయులు మన దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారు, జైళ్లలో కష్టాలు పడ్డారు, అగ్నికి ఆహుతి అయ్యారు. అలాంటి వారి ఫోటోలు ఇలా మూలన పడేయడం కేవలం నిర్లక్ష్యం కాదు, మన చరిత్రను, విలువలను మర్చిపోవడమే. స్వాతంత్ర్య దినోత్సవం దగ్గర్లో ఉన్న ఈ సమయంలో ఇలాంటి పరిస్థితి సమాజానికి తప్పు సందేశం ఇస్తుంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈ చిత్రాలను గౌరవప్రదమైన స్థలంలో అమర్చాలి" అని తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి బోనాలు

**పాలకుర్తి ఆగస్ట్ 13, మేజర్ న్యూస్ (సూర్య):**



పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న పోచమ్మ తల్లికి బుధవారం మహిళలు ఊరు వాడ ఏకమై బోనమెత్తారు. శ్రావణ బుధవారం కావడం మూలాన తల్లికి ఇష్టమైన రోజు కావడం పోచమ్మ బోనాలు అత్యంత భక్తిశ్రద్ధలతో డిజె పాట లతో డప్పు చప్పుల్లతో గావు పిల్లలు ఘటం కుండలు యాటపోతులతో పోచమ్మ తల్లి గుడికి సందడిగా చేరుకొని, పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన జరగకుండా పాలకుర్తి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.పాలకుర్తి గ్రామపంచాయతీ సిబ్బంది పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచారు.

## ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు

**గార్ల అగష్టు 13 మేజర్ న్యూస్ ( సూర్య )**

మండల పరిధిలో ని సీతంపేట గ్రామంలో బుధవారం లంబాడి గిరిజనుల తీజ్ పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిదో రోజు తీజ్ పండుగ ముగింపు వేడుకల్లో తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ పాల్గొని ప్రసంగిస్తూ లంబాడి సంస్కృతి సాంప్రదాయాలకు అద్ధం పట్టే తీజ్ పండుగ ఎంతో పవిత్రమైనదని లంబాడి ఆడబిడ్డలు ఎంతో పవిత్రంగా జరుపుకుంటారని ఇది లంబాడీల ఐక్యతకు నిదర్శనమని తండాలు ఎంతో సుభిక్షంగా ఉండాలని పంట పైరు పశు సంపద అన్నియు పచ్చగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కూరవాలనే ఉద్దేశంతో పండుగ గొప్పదనమని ప్రాముఖ్యత ఉంటుందని సోదరీ సోదరుల మధ్య సోదర భావాన్ని పెంపొందించే పండుగ నేటి కాలంలో ఇది ఎంతో ప్రాచీర్యం పొందిందని ఆయన అన్నారు. 9 రోజులపాటు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో పూజించి ముగింపుగా తొమ్మిదవ రోజు తీజ్ బుట్టలలోని గోధుమనారును నిమజ్జనం చేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తండా పెద్దలు ధరావత్ కై బాబు బానోత్ బల్య గ్రామస్తులు ధరావత్ బుజ్జి అనిత లక్ష్మి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

